

సోమశిలలో 69.287 టీఎంసీల నిల్వ

అనంతసాగరం, (ఆంధ్రజ్యోతి): సోమ శిల జలాశయానికి ఎగువ నుంచి శుక్రవారం 7,684 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుంది. పూర్తి సామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా 68.287 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. దిగువ డెల్టాకు 2,150, కండలే రుకు తెలుగుగంగ ద్వారా 3,000, ఉత్తరకాలువకు 550, దక్షిణ కాలువకు 400 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వార్తలు

శనివారం 16 నవంబరు 2024

శివం శంకరం

- వేడుకగా కార్తీక పౌర్ణమి
- భక్తజనంతో పోటెత్తిన శివకేశవ ఆలయాలు



నెల్లూరు : గణేష్ ఘాట్‌లో గంగా హారతి ఇస్తున్న పురోహితులు, పాల్గొన్న భక్తులు



సంగం : సంగమేశ్వరుడి ఆలయంలో పూలాకృతి



శివాలయంలో ఆకాశ దీపం వెలిగిస్తూ..

నెల్లూరు (సాంస్కృతికం), నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : హరహర మహాదేవ శంభో శంకర.. ఓం నమఃశివాయ.. శివనామస్మరణలతో శైవ క్షేత్రాలు మారుమోగా యి. శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా శివకేశవ ఆలయాలకు భక్తజనం పోటెత్తింది. తెల్లవారు జామునుంచే పాలభి షేకాలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు జరిగాయి. కార్తీక దామోదరుని సత్యనారా యణ వ్రతాలు భక్తిశ్రద్ధ లతో నిర్వహించారు. కార్తీక ఉపవాస దీక్షలతో ముత్తైదువులు భారీ సంఖ్యలో కేదారేశ్వర వ్రతాలు నిర్వహిం చారు. అన్ని ప్రముఖ దివ్యక్షేత్రా లతో పాటు ఆలయాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు కనుల పండు వగా జరిగాయి. రామాలయాల్లో సీతారాముల కల్యాణాలు, కృష్ణమందిరం, వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో శ్రీవారి కల్యాణాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమా లు నిర్వ హించారు. నగరంలోని రాజ రాజే శ్వరి ఆల యంలో సామూ హిక సత్యనారాయణ వ్రతం, శబరి శ్రీరామక్షేత్రంలో సామూ హిక సత్యనారాయణ వ్రతం, సీతారాముల కల్యాణ సహస్ర దీపాలంకరణలు జరిగాయి. పెంచలకోనలో ఉదయం ఏకోత్తర సహస్ర కలశాభి షేకం, సాయంత్రం శ్రీవారి ఆలయం ముందు కృత్తిక దీపోత్సవం జరి గింది. అలాగే వేదగిరి క్షేత్రంలో లక్ష్మీనరసింహ స్వామి, ఆదిలక్ష్మి అమ్మవార్లకు విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారు గరుడ వాహనం పై ఊరేగారు. ఇక జొన్నవాడ క్షేత్రానికి భక్తులు తరలివచ్చారు. కడలి తీరంతో పాటు నదీతీర ప్రాంతాల్లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి, పూజలు చేశారు. కాగా, శుక్రవారం నుంచి జిల్లాలోని పుణ్యక్షేత్రాలకు దక్షిణా మ్నాయ శ్రీ శృంగేరి జగద్గురువులు భారతీ తీర్థ మహాస్వామి, విధుశేఖర భారతీ మహా స్వామి విజయ యాత్ర కొనసాగిస్తూ భక్తు లను అనుగ్రహి స్తున్నారు. సీతారామ పురం మండలంలోని ప్రాచీన శైవక్షేత్రాలు ఘటిక సిద్దేశ్వరం, భైరవకోన, సీతారామ పురంలోని శివాలయా లలోనూ భక్తులు పూజలు చేశారు. భైరవకోనలోని సొన వాన జలపాతంలో తెల్లవారుజాము నుంచే భక్తులు పుణ్యస్నానాలు చేసి కార్తీక దీపాలు వెలి గించి భైరవ దుర్గాంబ భర్గులేశ్వర స్వాములకు ప్రత్యేక పూజలు చేశారు.



చేజర్ల : పెన్నానదిలో స్నాన మాచరిస్తున్న భక్తులు

నెల్లూరు : రాజరాజేశ్వరి ఆలయంలో సామూహిక సత్యనారాయణవ్రతం

ఉలవపాడు : అలగాయపాలెం తీరంలో భక్తుల పూజలు

కావలి : శివాలయంలో నంది వద్ద దీపాలు వెలిగిస్తున్న భక్తులు

బుచ్చిరెడ్డిపాళెం : జొన్నవాడలో స్వామిఅమ్మవార్ల గ్రామోత్సవం ముందు జ్వాలాతోరణం

కందుకూరు పట్టణంలో దీపాల వరుస

● కనువిందు చేసిన గంగాహారతులు

నగరంలోని ఇరుకళల పరమేశ్వరి ఆలయం గణేష్ ఘాట్‌లో శుక్రవారం రాత్రి కార్తీక లక్ష దీపోత్సవం వైభ వంగా జరిగింది. సింహపురి కార్తీక దీపో త్సవ కమిటీ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్‌రెడ్డి సహ కారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఉదయం 6 గంటలకు గోపూజతో ప్రారంభమైన వేడుకలు చిరుజల్లులు మధ్య జరిగింది. రామలింగస్వామికి పాలభిషేకాలు, అర్చనలు జరిగాయి. వేదగిరి ఫణిశర్మ ఆధ్వర్యంలో గణపతి, వరాహ, రుద్రహోమం, పూర్ణాహుతి వంటి కార్యక్రమాలు జరిగాయి. శివ కేశవ, కార్తీక దామోదర్, భూదేవి వరాహ స్వామిలకు సామూహిక కళ్యాణం నయనానందకరంగా జరిగింది. సాయంత్రం జడివాన లోనూ కార్తీక దీపా శోభాయాత్ర ప్రారంభమైంది. అనంతరం జ్వాలా దీపం, ఆకాశ దీపా లు ప్రజ్వలనలు జరిగాయి. ప్రముఖులు చంద్రదర్శనం చేసుకున్నారు. హరిద్వార్

- మిగతా 6లో

పనుల్లో నాణ్యత తగ్గితే చర్యలు

- ఉపాధి హామీ పథకం డైరెక్టర్ షణ్ముఖకుమార్



నెల్లూరు (జడ్పీ), నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని ఈ పథకం డైరెక్టర్ షణ్ముఖకుమార్ హెచ్చరించారు. శుక్రవారం నగరంలోని జడ్పీ సమావేశ మందిరంలో జాతీయ ఉపాధి హామీ, పంచాయతీ రాజ్ అధికారులతో ఆయన సమావేశమై మాట్లాడారు. ఉపాధి హామీ పథకం ద్వారా రూ.67.29 కోట్లతో గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు తెలిపారు. వచ్చే నెల 31వ తేదీకల్లా ఈ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల్లో ఎక్కడైనా నాణ్యత లోపిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఉపాధి హామీ, పంచాయతీరాజ్ అధికారులు సమన్వయంతో పనులన్నీ నాణ్యతగా జరిగే శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ గంగాభవాని, పంచాయతీ రాజ్, ఇతర శాఖల తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలకు నిధుల వెల్లువ

- మొన్న ఉపాధి హామీ నిధులతో 'పల్లె పండుగ'
- రూ.80 కోట్లతో అభివృద్ధికి శ్రీకారం
- తాజాగా ఆర్థిక సంఘం నుంచి రూ. 35 కోట్ల మంజూరు

నెల్లూరు (జడ్పీ), నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల అభివృద్ధికి నిధులు వెల్లువలా వస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాల అభి వృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల నిధులను స్థానిక అభివృద్ధికే వినియోగిం చేలా చర్యలు తీసుకుంది. ఇటీవల 'పల్లె పండుగ' పేరుతో సుమారు రూ.80 కోట్లతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టగా తాజాగా 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.35 కోట్లు జిల్లాకు మంజూరయ్యాయి. గత వైసీపీ హయాంలో గ్రామాల నిధులను దారి మళ్లించడంతో పల్లెలు అభివృద్ధికి దూరమయ్యా యి. 'మా నిధులు మాకు ఇవ్వండి మహాప్రభో..' అని సర్పంచులు మొత్తుకున్న అప్పటి పాలకులు పట్టించుకోలేదు. అయితే, ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడంతో పల్లెల దశ మారుతోంది. రాజ్యాంగం ప్రకారం స్థానిక సంస్థలకు రావాల్సిన నిధులను ఆ సంస్థల ఖాతాలలోనే జమచేసి గ్రామాలు అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నారు. రెండు నెలల క్రితం పల్లె పండుగ పేరుతో గ్రామాలకు జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు రూ.80 కోట్ల మేర వినియోగించి అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యేలు శ్రీకారం చుట్టారు. ఈ పనులు జరుగుతుండగానే 15వ ఆర్థిక సంఘం నిధులను మంజూరు చేస్తూ ప్రభుత్వం తాజాగా జీవో జారీ చేసింది. జిల్లాలో జనాభా ప్రాతిపదికన 2024-25వ సంవత్సరానికి టైడ్ గ్రాంట్ ద్వారా రూ.20.78 కోట్లు, అన్ టైడ్ గ్రాంట్ ద్వారా రూ.14 కోట్లు మంజూరయ్యాయి. గ్రామ పంచాయతీలకు 70 శాతం, మండల పరిషత్‌లకు 15 శాతం, జిల్లా పరిషత్‌లకు 15 శాతం చొప్పున ఈ నిధులు వినియోగించుకోవాలని ఆదేశాలు జారీ అయ్యాయి. మంచినీరు, పారిశుద్ధ్యం మెరుగు, వీధి దీపాలు నిర్వహణతోపాటు రోడ్లు, కాలువలు, భవన నిర్మాణాలు, విద్యుత్ బిల్లుల చెల్లింపులు, విష జ్వరాల నివారణ తదితర వాటికి వినియోగించుకోవచ్చంటూ విధి విధానాలను ప్రభుత్వం రూపొందించింది.



నీటి పన్ను చెల్లించకుంటే ఎన్నికల్లో పోటీకి అనర్హులు

నెల్లూరు(హరనాథపురం), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): నీటి పన్ను బకాయిలు ఉన్న రైతులు సాగు నీటి సంఘాల ఎన్నికల్లో పోటీకి అనర్హులని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆనంద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జలవనరులశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సాగునీటి సంఘాల ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే రైతులు తక్షణం నీటి పన్నుల బకాయిలు చెల్లించాలని పేర్కొన్నారు.

● నేడు పోలింగ్ అధికారులకు శిక్షణ

మండలస్థాయిలో సాగునీటి సంఘాల ఎన్నికల పోలింగ్ అధికారులు, సహాయకులకు శనివారం శిక్షణ తరగతులు ఆయా మండల కేంద్రాల్లో నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు. సంబంధిత అధికారులందరూ ఈ శిక్షణకు తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు. హాజరు కాకపోతే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సిబ్బంది కొరత.. ప్రజలకు వెత!

ప్రజలకు 24 గంటలూ సేవలు అందించాల్సిన విద్యుత్ శాఖను సిబ్బంది కొరత వేధిస్తోంది. ఉన్నత స్థాయిలో ఏర్పడే ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తున్న అధికారులు క్షేత్రస్థాయిలో ఏఈలు, లైన్‌మెన్, అసిస్టెంట్ లైన్‌మెన్ తదితర పోస్టుల భర్తీ విషయంలో చేతులెత్తే స్తున్నారు. దీంతో ఉన్నవారిపై పనిభారం ఎక్కువవుతోంది. దీనివల్ల వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందడం లేదు.

- విద్యుత్ శాఖలో భారీగా ఖాళీపోస్టులు
- 114 మంది ఏఈలకు ఉన్నది 78 మంది
- 331 ఏఎల్‌ఎంలు, 291 పోస్టుల ఖాళీ
- పూర్తిస్థాయిలో వినియోగదారులకు అందని సేవలు



ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది (ఫైల్)

నెల్లూరు, (జడ్పీ), నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఏఈల నుంచి కిందిస్థాయి సిబ్బంది వరకు ఖాళీ పోస్టులు వందల్లో ఉంటున్నాయి. ఇందులో అసిస్టెంట్ లైన్‌మెన్ పోస్టులే అధికంగా ఉంటున్నాయి. జిల్లాలో నెల్లూరు నగరం, నెల్లూరు రూరల్, కోవూరు, కావలి, ఆత్మకూరు డివిజన్ల నుంచి విద్యుత్ శాఖ పాలన కొనసాగుతోంది. దాదాపుగా అన్ని సర్వీసులు 14 లక్షలకుపైగా ఉండగా, 290 సబ్ స్టేషన్ల ద్వారా విద్యుత్ సరఫరా కొనసాగుతోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయానికి 9 గంటలు, గృహాలకు 24 గంటల సరఫరాను అధికారులు చేయాల్సి ఉంది. ఇందుకు సంబంధించి 114 మంది ఏఈలు విధులను నిర్వర్తించాల్సి ఉండగా 78 మంది మాత్రమే ఉన్నారు. 36 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే అసిస్టెంట్ లైన్‌మెన్‌లు 486 మందికిగాను 155 మంది మాత్రమే ఉన్నారు. 331 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక జూనియర్ లైన్‌మెన్‌లు 332 మందికిగాను 41 మంది మాత్రమే ఉన్నారు. 291 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జేఎల్‌ఎం గ్రేడ్-2 571 మందికిగాను 533 మంది ఉన్నారు. 38 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

● నాణ్యమైన విద్యుత్ సరఫరా ఏలా

జిల్లాలో అన్ని కేటగిరీలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు అధికారులు ప్రకటిస్తున్నా క్షేత్రస్థాయిలో అది అమలుకావడం లేదు. చిన్న గాలులు వీచినా, అధిక ఉష్ణోగ్రతలు ఉన్నా ఆ ప్రభావానికి పరికరాలు దెబ్బతినడం, ఫీజులు ఎగిరి పోవటం, కరెంటు సరఫరాకు అంతరాయం ఏర్పడటం జరుగుతోంది. సరఫరా నిలిచిపోయినప్పుడు పరికరాలను మార్చడం, ఫీజులు వేయడం, తెగిన తీగలకు మరమ్మతులు చేయడం వంటి పనులు ఏఈల పర్యవేక్షణలో కిందిస్థాయి సిబ్బంది చేయాలి. అయితే, సిబ్బంది కొరత భారీగా ఉండటంతో నాణ్యమైన సరఫరా కలగానే మారుతోంది. సిబ్బంది కొరత ఉన్న ప్రాంతాల్లో ప్రైవేటు వారితో పనులు చేయిస్తున్నారు. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వీరులేని ప్రాంతాల్లో ఉన్నసిబ్బందిపైనే పనిభారం ఎక్కువవుతోంది. ఇప్పటికైనా విద్యుత్ శాఖలో ఖాళీల భర్తీకి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులు కోరుతున్నారు.



నెల్లూరు : రమేష్‌రెడ్డి నగర్‌లో రోడ్డుపై నీరు

రొయ్యకు రాం రాం.. ఉప్పునకు ఉబలాటం!

- జిల్లాలో పెరుగుతున్న సాగు విస్తీర్ణం
- పెరిగిన ధరలే ఇందుకు కారణం

6

ఒకటే వాన

ముసురు వాన జిల్లాను వీడటం లేదు. నాలుగు రోజులుగా వర్షం కురుస్తుం డటంతో జనజీవనానికి ఆటంకంగా మారింది. శుక్రవారం కూడా వర్షం వాన కురవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. నెల్లూరు నగరంలో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. కాలువల్లో మురుగు కదలకపోవడంతో రోడ్డుపై ప్రవహించాయి.

'ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ'గా మనుబోలు

- ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వం
- మహిళలకే అధిక ప్రాధాన్యత

- వివరాలు 6లో

'హైటెక్కు' చార్జీ.. లోటెక్కు ప్రయాణం!

• ఆర్టీసీ తీరుపై జనం గరంగరం

ఇది ఉదయగిరి నుంచి విజయవాడ మధ్య తిరిగే హైటెక్కు బస్సు. దూర ప్రయాణం కాబట్టి ఎక్కువ మంది ఈ బస్సులోనే ప్రయాణిస్తారు. అయితే, కాలం చెల్లిన ఈ బస్సు లోపలి భాగాన్ని చూసి ఆర్టీసీ యంత్రాంగంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓ వైపు బోరుమనే శబ్దం, మరోవైపు తుప్పు పట్టిన తులుపులు, కిటికీలు ఎప్పుడు ఊడిపోతాయోననే భయంతో ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తోంది. కనీసం సీట్లు కూడా సక్రమంగా లేవు. పుష్‌బ్యాక్ సీట్ కావడంతో పూర్తి కిందకు వాలిపోతోంది. దీంతో తాళ్లు కట్టి ఉన్నారు. మరోవైపు గమ్యం చేరేలోపు మోరాయించిన సంఘటనలు ఎక్కువే ఉన్నాయి. ఆర్డినరీ కంటే అధ్వానంగా ఉన్న ఆ బస్సులో హైటెక్ చార్జీలు వసూలు చేస్తుండటంపై ప్రయాణికులు భగ్గుమంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దూరప్రయాణాలకు కొత్త బస్సులు ఏర్పాటు చేయాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

- వరికుంటపాడు (ఆంధ్రజ్యోతి)



కాలం చెల్లిన హైటెక్ బస్సు


సీటు పూర్తిగా వాలి పోకుండా తాడు కట్టి..


అరె.. ఏంతపెద్ద రంధ్రమో!?


తుప్పు పట్టిన అత్యవసర ద్వారం

నాటి నేతలను మరిచారా!?

నగరంలోని స్వర్ణాల చెరువు తీరాన నెక్లెస్‌రోడ్డులో శుక్రవారం రాత్రి లక్ష దీపోత్సవ కార్యక్రమం వేడుకగా సాగింది. ఇందుకు రెండువారాల నుంచే భారీ ఏర్పాట్లు చేశారు. అయితే, రోడ్డుపై ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు విగ్రహాన్ని మాత్రం నిర్వాహకులు గాలికి వదిలేశారు. కనీసం విగ్రహాన్ని శుభ్రం చేసిన దాఖలాలు లేవు. ఇదొక్కటేకాదు.. తిక్కన సోమయాజి, అమరజీవి పొట్టిశ్రీరాములు, గౌతమ బుద్ధ విగ్రహాలనూ పట్టించుకున్న దాఖలాలు లేవు. దీపోత్సవం సందర్భంగా విగ్రహాలను శుభ్రం చేసి, పూల దండలు వేయాలన్న ఆలోచన కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులకు రాకపోవడం శోచనీయం.

- నెల్లూరు (సాంస్కృతికం)



రేపు ఏసీ స్టేడియంలో వెటరన్ అథ్లెటిక్స్ ఎంపికలు

నెల్లూరు(విద్య), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో వెటరన్ క్రీడాకారుల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇ.భాస్కర్‌రెడ్డి, డి.బసవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 30 నుంచి 80 ఏళ్ల వయసు కలిగిన స్త్రీ, పురుషులకు జరిగే ఈ ఎంపికల్లో 100, 200, 400, 800, 1500, 5వేల మీటర్ల పరుగు పందెం, హైజంప్, లాంగ్‌జంప్, షాట్‌పుట్, డిస్కస్‌త్రో, జావెలిన్‌త్రో, హేమర్‌త్రో, 5కి.మీల నడక పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పోటీల్లో ప్రతిభ చూపి ఎంపికైన క్రీడాకారులు కృష్ణా జిల్లా గుడివాడలో డిసెంబర్ 14, 15వ తేదీల్లో జరిగే 44వ రాష్ట్రస్థాయి వెటరన్ అథ్లెటిక్స్‌కు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు సంబంధిత తేదీలో ఉదయం 10 గంటలకు ఎంపికలకు హాజరు కావాలని తెలిపారు.


స్వర్ణాలచెరువులో శివలింగం వద్ద పడవలతో భక్తులు

శివం.. శంకరం



నెల్లూరు రూరల్ : వేదగిరి క్షేత్రంపై గరుడ వాహనంపై వేదగిరీశుడు


సంగం : సంగమేశ్వరుడితో గిరి ప్రదర్శనకు బయలుదేరిన భక్తులు

(5వ పేజీ తరువాయి)

నుంచి వచ్చిన పురోహితులచే కాశీ ఘాట్ తలపించేలా గంగా హారతుల కార్యక్రమం కనుల పండువగా జరిగింది. అనంతరం వేలాది మంది పాల్గొని స్వర్ణాల చెరువులో కార్తీక దీపాలు వదిలారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డిలు ఏర్పాటు చేసిన 108 పడవల శివలింగ ఆకృతి భక్తులను పులకింపచేసింది. దేవదాయ ధర్మాదాయ శాఖకు చెందిన 10 దేవాలయాల నుంచి రకరకాల రుచుల్లో ప్రసాదాలు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో శక్తిపీఠం పీఠాధిపతురాలు రమ్యానంద భారతీదేవి, స్వర్ణభారత్ ట్రస్ట్ ఎండీ దీపావెంకట్, డీఆర్‌డీఏ చైర్మన్ సతీష్‌రెడ్డి, కార్తీక లక్ష దీపోత్సవ కమిటీ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




సీతారామపురం : భైరవకోనలో త్రిముఖ దుర్గాదేవి దర్శనం కోసం క్యూలైన్‌లో భక్తులు


ఉదయగిరి రూరల్ : నర్రవాడలో దీపాలు వెలిగిస్తూ..

తీరప్రాంతంలో ఉప్పు సాగు విస్తీర్ణం యేటా పెరుగుతోంది. ఆశించిన స్థాయిలో ఆక్వాసాగు లేకపోవడంతో గుంటలు ఉప్పు పండించే కయ్యలుగా మారిపోతున్నాయి. ఇందుకు డిమాండ్‌కు తగ్గట్టు ఉప్పునకు ఉన్న ధరే కారణమని సాగుదారులు చెబుతున్నారు. దీంతో ఒకప్పుడు 10 వేల ఎకరాల్లోపు ఉన్న ఉప్పు ఉత్పత్తి విస్తీర్ణం నేడు 45 వేల ఎకరాలకు చేరిపోయింది.

రొయ్యకు రాం రాం.. ఉప్పునకు ఉబలాటం!

మార్పు

• జిల్లాలో పెరుగుతున్న సాగు విస్తీర్ణం
• పెరిగిన ధరలే ఇందుకు కారణం
• కయ్యలుగా మారుతున్న గుంటలు

అల్లూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : ఒకప్పుడు ఉప్పు ఉత్పత్తిపై ఆధారపడి జీవించిన కుటుంబాలు లక్షల్లో ఉండటంతో రొయ్యల సాగు కంపెనీలు సాగుదార్లుల నుంచి భూములు సేకరించుకోవడంతో ఉప్పు ఉత్పత్తి విస్తీర్ణం తగ్గుముఖం పట్టింది. రెండు దశాబ్దాలపాటు రొయ్యల పెంపకంపై భారీగా పెట్టుబడులు పెట్టి కొంత మంది రైతులు వైరస్, మార్కెట్ సదుపాయం లేక భారీగా నష్టపోయారు. తీవ్ర నష్టాలను మిగిల్చిన రొయ్యల సాగు అంటేనే రైతులు బెంబేలెత్తిపోయారు. నష్టాలను భరించలేక గుంతలను కొంతమందికి లీజుకు ఇచ్చి కాలం వెళ్లదీశారు.


ఉప్పు కయ్యలుగా మారిన రొయ్యల గుంటలు

• పెరిగిన ధరలే కారణం

ఆక్వా రంగం కుదేలయినా ఉప్పు ఉత్పత్తి మాత్రం రైతుల్లో ఆశలు చిగురించేలా చేసింది. గతంలో క్వింటం ఉప్పు ధర కేవలం రూ.70 నుంచి 100 వరకు ఉండేది. అయితే, మూడేళ్లుగా క్వింటం రూ.450 వరకు పలికి చివరకు రూ.250 స్థిరత్వాన్ని పొందింది. గతంతో పోల్చితే ఈ ధరలు ఆశాజనకమే అని చెప్పాలి. ఈవిధంగా ధరలు రూ270 నుంచి 300 వరకు పలుకుతుండటంతో రైతుల్లో ఆశలు చిగురించాయి. రొయ్యల గుంటలను ఉప్పు కయ్యలుగా మార్చి ఉప్పు ఉత్పత్తికి శ్రీకారం చుట్టారు.

• తమిళనాడు తర్వాత ఆంధ్రాలోనే

ఉప్పు ఉత్పత్తి దేశంలో తమిళనాడు తరువాత ఆంధ్రప్రదేశ్‌కే ఆ స్థానం దక్కింది. ఉప్పు ఉత్పత్తితో గుజరాత్ కూడా గతంలో ప్రత్యేక స్థానం దక్కించుకుంది. అయితే, ఉప్పు భూములను ఇతర రంగాలకు వినియోగించుకునే పరిస్థితి ఏర్పడటంతో అక్కడా ఉప్పు ఉత్పత్తి తగ్గుముఖం పట్టింది. ఇప్పుడు ఆంధ్రాలో సాగు విస్తీర్ణం పెరుగుతోంది. జిల్లాలో ప్రస్తుతం 45వేల ఎకరాలకుపైగా ఉప్పు ఉత్పత్తి జరుగుతుండగా, ఇది మరింత పెరిగే అవకాశం ఉంది.

పూర్వవైభోగం వస్తుంది

ఉప్పు రైతుల జీవితాల్లో వెలుగులు నిండాలని, పూర్వవైభోగం రావాలని కోరుకుంటున్నాం. ధరలు ఆశాజనకంగా ఉంటే ఉప్పు ఉత్పత్తికి వెనుకాడం. ఎంత కష్టమైనా ఉప్పు ఉత్పత్తికే మొగ్గు చూపుతాం. రొయ్యల సాగు పెద్దగా గిట్టుబాటు కాకపోవడంతో గుంటలను ఉప్పు కయ్యలుగా మార్చుకున్నాం.

- పురిణి ఏడుకొండలు, తూర్పు గోగులపల్లి



భరోసా కల్పించే దిక్కు లేదు

ఉప్పు రైతులకు భరోసా కల్పించే దిక్కు లేకుండా పోయింది. దీంతో మూడు దశాబ్దాలుగా ఉప్పు ఉత్పత్తి రంగం పుంజుకోలేదు. ఇటీవల పెరిగిన ధరలు మళ్లీ తగ్గుతున్నాయి. కానీ గత ధరలతో పోల్చితే ఇప్పుడు ఒక రకంగా మేలనే చెప్పాలి. రొయ్యల సాగుతో నష్టాల్లో పడిపోయిన మేము ఉప్పునే నమ్ముకొని జీవించే పరిస్థితికి వచ్చాం. మౌలిక వసతులు కల్పించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటే ఉప్పు రైతుకు వెన్నుదన్నుగా ఉంటుంది.

- గోళ్ల ఆదాం, తూర్పు గోగులపల్లి




ఉప్పు ఉత్పత్తికి అనుకూలంగా గుంటల భూములు


ధ్వజారోహణం చేస్తున్న పండితులు

అయ్యప్ప ఆలయంలో ధ్వజారోహణం

• భక్తిశ్రద్ధలతో పడిపూజ

నెల్లూరు(సాంస్కృతికం), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): నెల్లూరు నగరం వేదాయపాలెంలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రారంభమైన మండల పూజలో భాగంగా మొదటి రోజు శుక్రవారం ధ్వజారోహణం, పడిపూజ భక్తిశ్రద్ధలతో జరిగింది. పడి పూజా కార్యక్రమానికి పిడూరు కిషోర్‌రెడ్డి, శరణ్యమ్మ దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవస్థానం అధ్యక్షుడు గూడల శేషగిరిరావు, ప్రధాన కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డం రత్నయ్య, కత్తి మోహన్‌రావు, కేజీ శంకర్, రమణయ్యలు, అయ్యప్ప భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

42 సవర్ల బంగారు ఆభరణాల చోరీ

నెల్లూరు(క్రైం), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని దుండగులు ఇంటి తాళాలు పగులగొట్టి బీరువాలోని 42 సవర్ల బంగారు ఆభరణాలు దోచుకెళ్లిన ఘటన గుర్రాల మడుగు సంఘంలో శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. నెల్లూరు నగరంలోని కొత్తూరు అంబాపురంలోని పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న విజయకుమారి గుర్రాలమడుగు సంఘంలో నివాసం ఉంటున్నారు. ఆమెకు పక్కపక్కనే రెండు ఇళ్లు ఉండగా రెండింటిని వాడుకుంటున్నారు. ఈ క్రమంలో ఒక ఇంట్లో గుర్తు తెలియని దుండగులు తాళాలు పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువాను పగులగొట్టి అందులో ఉన్న బంగారు ఆభరణాలు దోచుకెళ్లారు. ఇంటి తాళాలు పగలగొట్టి ఉండటాన్ని గమనించిన ఆమె ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలోని నగలు కన్పించలేదు. దీంతో బాలాజీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ కె సాంబశివరావు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'రాళ్లపాడు'కు చేరిన సోమశిల జలాలు

లింగసముద్రం, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): సోమశిల ప్రాజెక్టు జలాలు రాళ్లపాడు ప్రాజెక్టులోకి చేరాయి. గురువారం సాయంత్రం నుండి కొండాపురం మండలంలోని మర్రిగుంట చెరువు నుండి 3కి.మీ దూరంలో రాళ్లపాడు ప్రాజెక్టు ఎగువన ఉన్న మన్నేరులో కలిసి అక్కడి నుండి ప్రాజెక్టులోకి వస్తున్నాయి. ప్రాజెక్టులో 17 అడుగుల నీటిమట్టం ఉండగా ప్రస్తుతం 17.3 అడుగుల నీటిమట్టానికి చేరినట్లు డ్యాం అధికారులు తెలిపారు.

'ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ'గా మనుబోలు

• ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వం
• మహిళలకే అధిక ప్రాధాన్యత

మనుబోలు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన మనుబోలు పంచాయతీ ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ పథకానికి ఎంపికైంది. 'ఉమెన్ ఫ్రెండ్లీ'నా అదేంటి!?. ఇంతకుముందు ఎప్పుడూ వినలేదు కదా. అన్న అనుమానం మీకు రావొచ్చు. దశాబ్ద కాలం క్రితం కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ఈ కొత్త పథకాన్ని ప్రవేశపెట్టి, అమలులో చేస్తోంది. ఇప్పటివరకు ఉత్తర భారత రాష్ట్రాల్లో మాత్రమే ఈ పథకాన్ని అమలు చేసేవారు. ఈ ఏడాది నుంచి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో జిల్లాకో పంచాయతీని ఈ పథకం కిందకు ఎంపిక చేసింది. ఇందులో భాగంగానే జిల్లాలో మనుబోలు పంచాయతీని ఎంపిక చేయగా, త్వరలో కేంద్ర బృందం మనుబోలును సందర్శించనుంది.

• ప్రయోజనాలు..

మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తే ఆర్థిక పురోగతిలో ముందుంటారని ఊహించిన కేంద్ర ప్రభుత్వం ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా మనుబోలు పంచాయతీకి పలు ప్రయోజనాలు కలగనున్నాయి. పంచాయతీలో మహిళల భాగస్వామ్యం 50 శాతంపైగా ఉండాలి. సర్పంచు మొదలు అధికారుల వరకు చాలా మంది మహిళలే ఉండాలి. జనాభాలోనూ 50 శాతం పైనే మహిళలు ఉండాలి. అలాగే సంక్షేమం, అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు అమలు చేస్తున్న 9 అంశాల్లో మనుబోలు పంచాయతీకే ప్రాధాన్యత ఇస్తారు.

పంచాయతీ గణాంకాలు	
పురుషులు	: 4758
మహిళలు	: 5080
ఇళ్లు	: 3217
పంచాయతీ జనాభా	: 9838
అక్షరాస్యత శాతం	: 67.15
స్వయం సహాయక సంఘాలు	: 174
పొదుపు మహిళల సంఖ్య	: 1752


మనుబోలు గ్రామ వ్యూ

• ఉపయోగాలు ఇవి..

మహిళలకు విద్య, వైద్యం, స్వయం ఉపాధి అమలు ప్రాధాన్యత ఇస్తారు. ఇళ్ల నుంచి చెత్త సేకరణ, ఘన వ్యర్థాల నిర్వహణ, జల్‌జీవన్ మిషన్ సమర్థ వినియోగం, అంగన్ వాడీ కేంద్రాలకు విధిగా పిల్లలను పంపడం, ఉపాధి హామీ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవడం, ఆర్థిక సం ఘం నిధులు గ్రామాభివృద్ధికి నిర్వహించుకోవడం, శిశుమర ణాలతోపాటు బాల్యవివాహాల నియంత్రణకు చర్యలు వంటి ఉపయోగాలు ఈ పథకం ద్వారా మనుబోలుకు లభిస్తాయి.

చాలా లాభాలు ఉన్నాయి

ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ పథకం వల్ల చాలా లాభాలు ఉంటాయి. ఇందుకు సంబందించి మార్గదర్శకాలు వచ్చాయి. అయితే కేంద్రబృందం వస్తేగాని ఎలాంటి ప్రయోజనాలు ఇవ్వనున్నారో తెలుస్తుంది. పంచాయతీకి అదనంగా పథకాలు మంజూరు చేసే అవకాశాలు ఉండవచ్చు. త్వరలోనే పూర్తి వివరాలు తెలుపుతాం.

- శ్రీధర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి



ఈ రోడ్డుపై రాకపోకలు ఎలా ?



వరికుంటపాడు మండలంలోని నార్తుకొండాయపాళెం-తొడుగుపల్లి, పెద్దిరెడ్డిపల్లి-పామూరుపల్లి, తిమ్మారెడ్డిపల్లి-గణేశ్వరాపురం, ధర్మవరం-విరువూరు గ్రామాల ప్రధాన రహదారులు రాళ్లు తేలి అధ్వానంగా తయారయ్యాయి. దీంతో అటుగా ప్రయాణించాలంటేనే ప్రజలు, వాహనదారులు హడలెత్తిపోతున్నారు. అత్యవసర సమయాల్లో అద్దె వాహనాలు సైతం గ్రామాల్లోకి రాకపోతుండడంతో ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. రోడ్ల దుస్థితిని చూసి ఆర్టీసీ బస్సులు రావడం మానేశాయి. ఆటోలే గ్రామస్థులకు దిక్కయ్యాయి. ఇకపోతే లింకు రోడ్లు కూడా దారుణంగా మారాయి. పాలకులు, అధికారులు ప్రధాన రహదారులకు తోడు లింకు రోడ్లపై దృష్టి సారించి మరమ్మతులు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

- వరికుంటపాడు, (ఆంధ్రజ్యోతి)

పనులు చేసినా ప్రయోజనమేంటి ?



కోవూరు మండలం గంగవరం పొలిమేరలోని పత్తి కాలువ గుర్రపుడెక్కతో నిండి నీటి పారుదలకు ఆటంకంగా మారింది.ఇటీవల ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈ కాలువలో పూడిక తీయించారు. పలుచోట్ల తూతూ మంత్రంగా పూడిక తీశారు. కురుస్తున్న భారీ వర్షానికి నీటి ప్రవాహం సాఫీగా సాగడం లేదు. దీంతో పలుచోట్ల వరినార్లు దెబ్బతింటున్నాయి. వరినాట్లు, వరిపైరును రక్షించేందుకు కాలువలో పూర్తిగా పూడిక తీయాలని రైతులు కోరుతున్నారు.

- కోవూరు (ఆంధ్రజ్యోతి)

విద్యారంగ సమస్యలపై
18న విజయవాడలో మహాధర్నా

నెల్లూరు(విద్య), (ఆంధ్రజ్యోతి): విద్యారంగం సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18వ తేదీన విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వీ.నరేంద్ర తెలిపారు. నగరంలోని రామచంద్రారెడ్డి భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. ఇప్పటికే సమస్యలపై పలుమార్లు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసినా స్పందన లేదన్నారు. క్యాబినెట్ సమావేశాల్లో విద్యార్థుల సమస్యలు, విద్యారంగంలో ఇబ్బందులపై చర్చించకపోవడం బాధాకరమన్నారు. పెండింగ్‌లో ఉన్న విద్యాదీవెన, వసతిదీవెన బకాయిలు రూ.3,480 కోట్లు విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నిధులను వెంటనే విడుదల చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్స్ బడ్జెట్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నింటిపై చేపట్టబోతున్న ధర్నాకు విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరుకావాలని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు జీవన్, పవన్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

గుండ్రా సతీష్‌రెడ్డిని కలిసిన కలెక్టరు

ఆత్మకూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కేంద్ర రక్షణశాఖమంత్రి సాంకేతిక సలహాదారు, ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ గుండ్రా సతీష్‌రెడ్డిని ఆయన స్వగ్రామ మైన మహిమలూరులో శుక్రవారం కలెక్టరు ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, సమస్యలను పరిష్కరించాలని ఆయన కలెక్టరుకు సూచించారు. అనంతరం వారు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. సమస్యల పరిష్కరించాలని కోరుతూ గ్రామస్థులు వారికి వినతిపత్రాలు అందజేశారు. మహిమలూరు పంచాయతీ కోటపాడులో రోడ్డు నిర్మాణానికి రూ.74లక్షలు మంజూరు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్డీవో పావని, సతీష్‌రెడ్డి సోదరుడు గుండ్రా శ్రీనివాసులరెడ్డి, నాయకుడు వల్లూరు వెంకటరమణారెడ్డి, నిజమాల నరసింహులు పాలొన్నారు.



కేంద్ర రక్షణశాఖ మంత్రి సాంకేతిక సలహాదారు గుండ్రా సతీష్‌రెడ్డితో కలెక్టరు ఆనంద్

ఉపాధి పథకం ద్వారా రైతులకు చేయూత

పొదలకూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : ఉపాధి హామీ పథకం ద్వారా చిన్న, సన్నకారు రైతులకు ప్రభుత్వం చేయూతను ఇస్తున్నదని ఉపాధి హామీ పథకం డైరెక్టర్ వైవీ షణ్ముఖకుమార్ అన్నారు. శుక్రవారం ఆయన పొదలకూరు మండలం బిరదవోలులో నిమ్మతోటలను పరిశీలించారు. మండలంలో 480 ఎకరాల నిమ్మ తోటలను ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా సాగు చేస్తున్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. వెల్లడించారు. రైతులకు ప్రభుత్వం, ఎన్ఆర్ఈజీఎస్ అందిస్తున్న స్కీములు, సబ్సిడీలు చేరుతున్నాయా! లేదా అని డైరెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇంకేమైనా రాయితీలు కావాలా? అని వారిని అడగ్గా, తమ తోటల చుట్టూ కంచెల వద్ద పెంచుకోవడానికి ఎర్రచందనం, టేకు మొక్కలు కావాలని, వాటిని ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ఇప్పించాలని రైతులు డైరెక్టర్‌ని కోరారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించి, వాటిని ఇచ్చేందుకు త్వరలో సర్క్యులర్‌ను విడుదల చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ గంగాభవానీ, ఏపీడీ శంకర్‌నారాయణ, ఎంపీడీవో డీవీ నరసింహరావు, ప్లాంటేషన్ ఏపీడీ మృదుల తదితరులు పాల్గొన్నారు.



నిమ్మ తోటలను పరిశీలిస్తున్న ఎన్ఆర్ ఈజీఎస్ డైరెక్టర్ షణ్ముఖకుమార్

హత్య కేసు నిందితుడి అరెస్టు


కావలి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): భార్యను హత్యచేసిన కేసులో నిందితుడైన ఆమె భర్త జలచిత్ర దత్తాద్రి అలియాస్ దత్తును శుక్రవారం ఉదయం 9గంటలకు బోగోలు మండలం ఉడ్ హౌస్‌పేట క్రాస్ రోడ్డు జంక్షన్ వద్ద అరెస్టు చేసినట్లు డీఎస్పీ శ్రీధర్ తెలిపారు. మధ్యాహ్నం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో సీఐ పాపారావుతో కలిసి అరెస్ట్ వివరాలను వెల్లడించారు. బోగోలు మండలం విశ్వనాథరావుపేట జలచిత్ర దత్తాద్రి తస్లీమ్ అనే మహిళను 2006లో రెండో వివాహం చేసుకున్నాడు. అయితే భార్య అక్రమ సంబంధం పెట్టుకుందనే అనుమానంతో ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరిగేవి. అందులో భాగంగా ఈనెల 12న సాయంత్రం 5గంటలకు ఆమెతో గొడవపడి విచక్షణారహితంగా కత్తితో పొడిచి చంపి పారిపోయాడు. ఈ మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. నిందితుడి కోసం మూడు టీమ్‌లను ఏర్పాటు చేసి అరెస్ట్ చేసి హత్యకు ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్కిల్ సీఐ, బిట్రగుంట ఎస్ఐ వారి సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.



మాట్లాడుతున్న డీఎస్పీ, సర్కిల్ సీఐ తదితరులు

బైక్ అదుపుతప్పి ఒకరికి తీవ్రగాయాలు

ఉదయగిరి రూరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాశినాయ నగడ్డ సమీపంలో శుక్రవారం మోటార్‌బైక్ అదుపుతప్పి ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. కుర్రపల్లికి చెందిన కల్లూరి కృష్ణారెడ్డి మోటార్ బైక్‌పై కాశినాయ నగడ్డకు వెళుతున్నాడు. వర్షం కురవడంతో వంతెనకు సమీపంలోని రోడ్డుపై గుంతలు కనిపించక మోటార్‌బైక్ అదుపుతప్పి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో ఆయన తలకు తీవ్ర గాయామైంది. స్థానికులు చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకి తరలించారు.




చికిత్స పొందుతున్న కృష్ణారెడ్డి

అపోహతో అపహాస్యం..!

నేడు ప్రపంచ వేసక్టమి దినోత్సవం

- లైంగిక సామర్థ్యం తగ్గుతుందనే భయం
- నెరవేరని కుటుంబ నియంత్రణ లక్ష్యం
- చైతన్య పరచడంలో వైద్య శాఖ విఫలం

నెల్లూరు(వైద్యం), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): కుటుంబ నియంత్రణకు పురుషులకు చేసే వేసక్టమి శస్త్ర చికిత్స అపోహల వల్ల అపహాస్యమవుతోంది. ఈ శస్త్ర చికిత్స చేయించుకుంటే ఎక్కడ లైంగికసామర్థ్యం తగ్గుతుందనే భయంతో ఎవరూ పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఈ శస్త్ర చికిత్సపై అవగాహన కల్పించి పురుషులను చైతన్య పర్చడంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ విఫలమవుతోందని తెలుస్తోంది. దీంతో జిల్లాలో వేసక్టమి శస్త్రచికిత్స చేయించుకునే వారి సంఖ్య చాలా తక్కువగా ఉంది. ప్రస్తుత పరిస్థితిలో వేసక్టమి శస్త్రచికిత్సకు ఎన్నో నూతన పద్ధతులు అందుబాటులో ఉన్నా ప్రయోజనం లేకుండా ఉంది. కుటుంబ నియంత్రణ అంటే కేవలం మహిళలకు మాత్రమే అన్న భావన ఉండడం వల్ల కూడా వేసక్టమి శస్త్రచికిత్సలు జరగడం లేదు. ఈ క్రమంలో ప్రతి ఏటా 1000 వేసక్టమి శస్త్రచికిత్సలు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ నిర్ధారించుకున్న లక్ష్యాన్ని చేరువకాలేకుంది. అయితే జనాభా నియంత్రణ లేకపోతే కుటుంబ ఆర్థిక పరిస్థితులతో పాటు ప్రభుత్వాలపై కూడా ఎక్కువగా భారం పడుతుందన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 1952లోనే జనాభా నియంత్రణకు శ్రీకారం చుట్టింది. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కు.ని లక్ష్యాలపై పెద్దగా దృష్టి సారించకపోవడం తో కు.ని లక్ష్యాలకు గండి పడుతోంది. జిల్లాలో ఏటా 15వేల కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేయాలని కేంద్ర కుటుంబ సంక్షేమ శాఖ లక్ష్యాన్ని నిర్ణయించగా ఇందులో 50 శాతం కూడా పూర్తికావడం లేదు. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ వేసక్టమిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పిలుపు నిచ్చింది. అందులో భాగంగా నవంబరు 16వ తేదీని వేసక్టమి దినంగా పాటించి ఆపరేషన్లపై మగవారు అపోహలు వీడి కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేసుకోవాలని చైతన్యం తేవాలని సూచించింది.



జిల్లాలో కు.ని శస్త్రచికిత్సలు

సంవత్సరం	వేసక్టమి
2021 - 22	0
2022 - 23	10
2023 - 24	11
2024 - 25	4

● జనాభాకు అనుగుణంగా నెరవేరని కు.ని లక్ష్యం

జిల్లాలో జనాభాకు అనుగుణంగా కుటుంబ నియంత్రణ లక్ష్యం సాధించటంలో వైద్య ఆరోగ్యశాఖ విఫలమవుతోంది. ప్రస్తుతం జిల్లాలో 26.50 లక్షల మంది జనాభా ఉన్నారు. ప్రతి ఏటా 45వేల ప్రసవాలు జరుగుతుండగా ఇందులో 30వేల ప్రసవాలు ప్రైవేట్ ఆసుపత్రులలోనే జరుగుతున్నాయి. మిగిలినవి ప్రభుత్వ ఆసుపత్రులలో జరుగుతున్నాయి. దీంతో జిల్లా జనాభా పెరుగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో కేవలం మహిళలకు నిర్వహించే ట్యూబెక్టమి శస్త్ర చికిత్సలు తప్ప మగవారికి నిర్వహించే వేసక్టమి చికిత్సలు మాత్రం జరగడం లేదు. గత ఏడాది 737 వేసక్టమి శస్త్రచికిత్సలు చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించగా ఇప్పటి వరకు కేవలం నలుగురికి మాత్రమే ఈ శస్త్రచికిత్స చేశారు. జిల్లా వ్యాప్తంగా 52 ప్రాథమిక, 10 సామాజిక ఆరోగ్య కేంద్రాలు, రెండు ఏరియా ఆసుపత్రులు, ఒక జిల్లా ఆసుపత్రి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వంటి పెద్ద నెట్‌వర్క్ జిల్లాలో ఉన్నా వేసక్టమి ఆపరేషన్లు మాత్రం ఆశించిన రీతిలో జరగటం లేదు. దీని వల్ల కుటుంబ నియంత్రణ లక్ష్యాలకు గండి పడుతుంది.

● ప్రచారం కరువు

జనాభా నియంత్రణపై దృష్టి పెట్టాల్సిన వైద్య ఆరోగ్యశాఖ వేసక్టమి పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలలో దీనిపై మగవారిలో నెలకొన్న అపోహలు, అనుమానాలు నివృత్తి చేయటంలో తగిన ప్రచారం చేపట్టడం లేదు. వైద్యులకు వేసక్టమిపై తగిన శిక్షణ ఇచ్చినా శస్త్రచికిత్సలు ముందుకు సాగకపోవటంతో వారు ఏమిచేయ లేని పరిస్థితి నెలకొంది. ఇద్దరు పిల్లలు పుట్టగానే కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయించుకోవాలని ప్రజల్లో తగిన అవగాహన ఉన్నా ఎక్కువగా ఆడవారే ట్యూబెక్టమి ఆపరేషన్లు చేయించుకుంటున్నారే గాని మగవారు వేసక్టమి ఆపరేషన్లు మాత్రం చేయించు కోవటం లేదు.

తగిన ప్రచారం చేపడుతాం



వేసక్టమిపై గ్రామస్థాయి నుంచి తగిన ప్రచారం చేపట్టి శస్త్రచికిత్సలు జరిగేలా చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స వేసక్టమిపై మగవారి నుంచి స్పందన ఉండటం లేదు. మగతనం తగ్గుతుందని, కొన్ని రోజులు ఇంట్లోనే ఉండాల్సి వస్తుందన్న అపోహలు ఇంకా ఉన్నాయి. అందుకే వేసక్టమి ఆపరేషన్లు ఆశించిన రీతిలో జరగడం లేదు. ఇచ్చిన లక్ష్యాలు కూడా పూర్తి చేయలేని స్థితి నెలకొంది. దీనిపై ప్రజలలో నెలకొన్న అపోహలు తొలగిస్తున్నాం.

- డాక్టర్ పెంచలయ్య, డీఎంహెచ్‌వో

సింగిల్ నెంబర్లాటపై దాడులు

నెల్లూరు(క్రైం), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): సంతపేట పోలీసు స్టేషన్ పరిధిలో సింగిల్ నంబర్లాటపై ఇన్‌స్పెక్టర్ మద్ది శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఎస్ఐ బాలకృష్ణ శుక్రవారం దాడులు నిర్వహించారు. పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలో సింగిల్ నెంబర్లు రాస్తున్న, ఆడుతున్న గోపి, టీ సెంటర్ ప్రాంతానికి చెందిన షేక్ సుల్తాన్, మున్సిపల్ ఆఫీసు ప్రాంతానికి చెందిన రమేష్, ఈద్గామిట్టకు చెందిన షేక్ వహీద్, కొడవలూరుకు చెందిన ఆంథోనిలను అరెస్టు చేసి రూ.13,190లను స్వాధీనం చేసుకున్నారు.

● బైక్ చోరీపై కేసు నమోదు

ఇంటి ముందు పార్కు చేసిన బైక్‌ను చోరీ చేసిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. అరవిందనగర్‌కు చెందిన జయరామిరెడ్డి నగరంలోని ఒక కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. ఆయన తన బంధువు బైక్‌ను గత నెల 24న తన ఇంటి ముందు పార్కు చేసి నిద్రపోయారు. మరుసటి రోజు లేచి చూడగా బైక్ కనిపించలేదు. బైక్ కోసం గాలింపు చర్యలు చేపట్టినా ప్రయోజనం లేకపోవటంతో శుక్రవారం చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డిగ్రీ పరీక్షలకు 386 మంది గైర్హాజరు

వెంకటాచలం, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : వీఎస్ యూ పరిధిలోని అనుబంధ డిగ్రీ కళాశాలల్లో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన డిగ్రీ ఐదవ సెమిస్టర్ పరీక్షలకు 386 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పరీక్షల నిర్వాహణాధికారిని డాక్టర్ ఆర్ మధుమతి ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 5827 మందికిగానూ 5441 మంది విద్యార్థులు హాజరయ్యారు.

సచివాలయ ఉద్యోగులకు తాఖీదులు

ఉదయగిరి రూరల్ (ఆంధ్రజ్యోతి): మండలంలో బయోమెట్రిక్ హాజరు వేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోపాటు విధులకు సక్రమంగా హాజరు కాని 11మంది సచివాలయ ఉద్యోగు లకు తాఖీదులు జారీ చేసినట్లు శుక్రవారం ఇన్‌చార్జి ఎంపీడీవో అప్పాజీ తెలిపారు. వీరు కొన్ని రోజు లుగా విధులకు హాజరు కావడంలేదని అందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉద్యోగులు మూడు రోజుల్లోపు వివరణ ఇవ్వాలని, లేకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

ఉదయగిరి రూరల్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గండిపాళెం మార్గంలో ఉన్న డైయిరీ సమీపంలో నిర్వహిస్తున్న పేకాటస్థావరంపై గురువారం రాత్రి దాడులు నిర్వహించినట్లు సీఐ ఎస్.వెంకటరావు, ఎస్ఐ కే ఇంద్రసేనారెడ్డిలు శుక్రవారం తెలిపారు. ఈ దాడుల్లో ఎనిమిది మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసి, వారి నుంచి రూ.4 వేల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. అనంతరం వారిని కోర్టులో హాజరుపర్చినట్లు తెలిపారు.

బైకు చోరీపై ఫిర్యాదు

నెల్లూరురూరల్, నవంబరు15(ఆంధ్రజ్యోతి): నెల్లూరురూరల్ పరిధిలోని నారాయణ ఆసుపత్రి వద్ద బైకు చోరీకి గురైనట్లు రూరల్ పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు అందిందని సీఐ జీ వేణు తెలిపారు. ఒంగోలుకు చెందిన చల్లా పృథ్వీరాజ్ ఆసుపత్రి పనిమీద ఈనెల 8వ తారీఖున వచ్చి బైక్కు పార్కు చేసి తదుపరి పనులు పూర్తయ్యాక వచ్చి చూడగా బైకు కనిపించలేదని, అనేక ప్రాంతాల్లో వెతికి చివరికి చోరీకి గురైనట్లు నిర్ధారించుకుని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఆసుపత్రిలో విచారణ చేపడుతున్న ప్రత్యేక వైద్య బృందం



వైద్యుడి ఫిర్యాదుపై విచారణ

ఉదయగిరి రూరల్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): స్థానిక సీహెచ్‌సీ లో శుక్రవారం ప్రత్యేక వైద్య బృందం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా నెల్లూరు జీజీహెచ్ ఎస్ సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధానాయక్, హెచ్‌వోడీ నరేంద్ర, అసిస్టెంట్ ప్రొఫెసర్ మస్తాన్ బాషా, అసిస్టెంట్ డైరెక్టర్ సీహెచ్ ఏడుకొండలు, ఆఫీస్ సూపరింటెండెంట్ బీప్రసన్నకుమార్ విచారణ చేపట్టారు. వారు మాట్లాడుతూ ఉదయగిరి సీహెచ్‌సీలో పనిచేస్తున్న డాక్టర్ రాగూర్ వైద్యశాలపై పలు అభియోగాలు చేస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తాము విచారణ చేపట్టామన్నారు. విచారణలో గుర్తించిన అంశాలను నివేదిక రూపంలో కలెక్టర్‌కు అందచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీడీవో అనీషా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవలో పట్టణ సహకార బ్యాంకులు

● వారోత్సవాలలో డీసీవో గురప్ప

నెల్లూరు(హరనాథపురం), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): ప్రజాసేవలో పట్టణ సహకార బ్యాంకులు తరిస్తున్నాయని జిల్లా సహకారశాఖాధికారి గురప్ప అన్నారు. శుక్రవారం నగరంలోని కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో ఆ బ్యాంకు ఛైర్మన్ అరిగెల నాగేంద్రసాయి అధ్యక్షతన జరిగిన సహకార వారోత్సవ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం దేశంలో 71వ అఖిల భారత సహకార వారోత్స వాలు జరుపుకుంటున్నామని చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో జాతీయ బ్యాంకులకు దీటుగా సహకార బ్యాంకులు ప్రజలకు సేవలందిస్తున్నాయని చెప్పారు. పారదర్శకత, మెరుగైన సేవల ద్వారా బ్యాంకు సేవలను మరింతగా విస్తరించాలన్నారు. కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఛైర్మన్ అరిగెల నాగేంద్రసాయి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అర్బన్ బ్యాంకు సేవలను విస్తరించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. గూడూరు, కావలి, నగరంలోని బాలాజీనగర్ ప్రాంతాలలో అర్బన్ బ్యాంకుల బ్రాంచీలను త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌సీవో సుధాభారతి, అర్బన్ బ్యాంకు సీఈవో మాగుంట అనిత పాల్గొన్నారు.



సహకార వారోత్సవ సభలో మాట్లాడుతున్న డీసీఓ గురప్ప

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	100
లేయర్ లైవ్	110
స్కిన్ చికెన్	186
స్కిన్‌లెస్	210
లేయర్	187

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ.7145
వెండి కిలో ధర	రూ. 91,300
వెండి ఒక గ్రాము	రూ.94.30

ఈ మురుగులో నడిచేదెలా..?



డ్రైనేజీ కాలువల్లో పూడికతీయ్యకపోవడం వలన వీధుల్లో నిల్వ చేరిన మురుగులో ఎలా నడిచేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నెల్లూరురూరల్‌లోని 1వ డివిజన్ నారాయణరెడ్డిపేట ఉర్దూ పాఠశాల వీధిలో మురుగు నీరు నిల్వ చేరడంతో శుక్రవారం స్థానికులు మురుగు నీటిలో నిలబడి నిరసన తెలిపారు. వీరికి సీపీఐ, ఏఐవైఎఫ్ నాయకులుమీభావం తెలిపారు. తమ ప్రాంతంలో కాలువల్లో పూడికతీత పనులు చేపట్టనందున మురుగునీటితో అవస్థలు పడుతున్నామని తెలిపారు. రోడ్లు లోతట్టుగా ఉండటం వల్ల వర్షపునీరు నిలిచి నేత కార్మికులు అల్లులు పెట్టుకోలేక పోతున్నారని, కనీసం నడిచేందుకు కూడా వీలు లేని దుస్థితి ఏర్పడిందన్నారు. కార్పొరేషన్ అధికారులు తమ సమస్యలను పట్టించుకుని పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు షావాజ్, ఏఐవైఎఫ్ నాయకులు మున్న తదితరులు పాల్గొన్నారు.

మురుగు నీటిలో నిరసన తెలుపుతున్న సీపీఐ, ఏఐవైఎఫ్ నాయకులు

- నెల్లూరురూరల్,(ఆంధ్రజ్యోతి)

● భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి
● దీపాలు వెలిగించిన మహిళలు
● కిటకిటలాడిన ఆలయాలు


పరికుంటపాడులో పూజలు


అల్లూరు : పడిపూజ నిర్వహిస్తున్న భక్తులు


ఆత్మకూరు: కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

కార్తీక మాసంలో.. పరమేశ్వరుడి సన్నిధిలో..

కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం కావలి, కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లోని గ్రామాల ప్రజలు వేకువజామునుంచే నదులు, సముద్రంలో స్నానాలు చేసి పరమశివుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తుల సందడితో ఆలయాల్లో కార్తీకశోభ సంతరించుకుంది.


సంగం: హోమంలో పూర్ణాహుతి వేస్తున్న పీఠాధిపతి, భక్తులు

కావలి టౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాతూరు శివాలయంలో వేలమంది భక్తులు పాల్గొని శివదర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు. వెంగళరావునగర్ శివాలయం, ముసునూరు శివాలయం, హనుమత్‌క్షేత్రం, సాయిక్షేత్రంలో భక్తులు దీపాలు వెలిగించారు.

● కావలి రూరల్, నవంబరు 15: తుమ్మలపెంట, కొత్తసత్రం శివాలయాలు భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి.

● వలేటివారిపాలెం: మండలకేంద్రంతో పాటు కళ్లవళ్ల, పోకూరు, కొండసముద్రం, రోళ్ల పాడు భక్తులు శివాలయాలకు వెళ్లి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ఉపవాసాలు ఉండి దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ నిర్వాహకులు పులిహోర ప్రసాదం పెట్టారు. దాతలు అన్నదానం చేశారు.

● అల్లూరు: స్థానిక శివాలయం, నార్తుమోపూరు, ఇస్కపల్లి శివాలయాల్లో భక్తులు అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అల్లూరుపేట సాయినాథుని ఆలయంలో అయ్యప్పస్వామికి పడి పూజ కార్యక్రమాన్ని చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన సంతర్పణం గావించారు.

● చేజర్ల: కోటితీర్థం కోటీశ్వరాలయం తెల్లవారుజాము నుండే భక్తులతో కిటకిటలాడింది. జిల్లా నలుమూలల నుండి వచ్చిన భక్తులు సమీపంలోని పెన్నానదిలో స్నానమాచరించి కార్తీక దీపాలు వెలింగిచారు. అనంతరం కామాక్షిదేవి సమేత కోటీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. చిత్తలూరు వీరభద్రస్వామికి, చేజర్ల, కాకివాయి, టికేపాడు ఆలయాల్లో వేడుకలను నిర్వహించారు. చిత్తలూరులో భక్తులకు అన్నదానం చేశారు.

● ఆత్మకూరు: స్థానిక వెంకటేశ్వరస్వామి, కన్యకాపరమేశ్వరి, అలఘునాథస్వామి, కాశినాయనాశ్రమంలోని ఆలయాల్లో సాయంత్రం మహిళలు దీపాలు వెలిగించారు. .

● అనంతసాగరం: సోమశిల సోమేశ్వరుని ఆలయంలో భక్తులు దీపాలు వెలిగించి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆత్మకూరు సాంబ శివ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కంచి పరమేశ్వర్‌రెడ్డి భక్తులకు అన్న దానం ఏర్పాటు చేశారు. ఆయనకు ఆలయ ధర్మకర్త ఉప్పల విజయ్‌కుమార్, అర్చకులు రామకృష్ణశర్మకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కుడుముల సుదాకర్‌రెడ్డి, జంజం నారాయణ పాల్గొన్నారు.

లలిత రుద్ర యజ్ఞ పూర్ణాహుతి

సంగం: స్థానిక తిరుమనకొండ రాజరాజేశ్వరి దేవి సమేత కాశీ విశ్వేశ్వరస్వామి జ్ఞానపీఠంలో పూర్ణాహుతి నిర్వహించారు. ఆలయ పీఠాధిపతి రాజరాజేశ్వరానందస్వామి ఆధ్వర్యంలో లోకకల్యాణం, విశ్వశాంతి, ధర్మ సంస్థాపనార్థం 44రోజులు భక్తిశ్రద్ధలతో ఈ మహాయజ్ఞం నిర్వహించారు. చివరిరోజు అభిషేకాలు, ప్రత్యేక పూజలు, కార్తీక కోటి దీపోత్సవం వెలిగించి హోమంలో పూర్ణాహుతి వేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, తహసీల్దారు సోమ్లా నాయక్, బీమేశ్వరాలయం చైర్మన్ రఘురామయ్య పాల్గొన్నారు. స్థానిక సంగమేశ్వరాలయంలో మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు. మధ్యాహ్నం సంగమేశ్వరస్వామిని పులివాహనంపై ఉంచి గిరిప్రదర్శన నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో పుష్ప జ్యోతిర్లింగాహారం ఏర్పాటు చేసి కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. సంగమేశ్వరుడిని విద్యుత్ ఎస్ఈ విజయన్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కార్తీక దీపం వెలిగించారు. ఆలయ పూజారి గోపాలకృష్ణమూర్తి ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక ఏఈ మన్మధరావు, సిబ్బంది ఉన్నారు.

● ఏఎస్ పేట: రాజవోలు కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామికి పూజలకు కొండా శ్రీనివాసరెడ్డి దంపతులు, తిక్కవరపు శ్యాంప్రసాద్ దంపతులు దూపదీప నైవేద్యాలకు కావలసిన ఏర్పాట్లు చేసి నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త చిట్టమూరి వెంకటరెడ్డి తెలిపారు.

● లింగసముద్రం: వాకమళ్లవారిపాలెం శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన పూజల్లో లింగసముద్రం, జంపాలవారిపాలెం, పెంట్రాల, వాకమళ్లవారి పాలెం మహిళలు దీపాలు వెలిగించారు.

● బిట్రగుంట: కోవూరుపల్లి పోలేరమ్మకు భవానీ మాలధారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీడీపీ నేత నాటకరాణి భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూలంగిసేవలో ఉభయకర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో గురుస్వాములు ఆద్దెయ్యగురుస్వామి, సూర్యనారాయణ గురుస్వామి, దుర్గేశ్వరగురుస్వామి ఉన్నారు.

● కందుకూరు: స్కంధపురి సోమేశ్వరాలయం, జనార్ధన స్వామి, అయ్యప్ప ఆలయాలతో పాటు గ్రామదేవత అంకమ్మ తల్లి ఆలయాల్లో భక్తులు కుటుంబసమేతంగా పూజలు నిర్వహించారు. మహిళలు కార్తీక దీపాలను వెలిగించి ఉపవాసాలు ఉన్నారు. అంకమ్మ ఆలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. రాత్రికి అంకమ్మ ఆలయంలో దీపాలు వెలిగించారు.

● వింజమూరు: స్థానిక పోస్టాఫీసు వీధిలోని అయ్యప్పస్వామి ఆలయంలో శివుడికి అన్నాభిషేకం నిర్వహించారు. శివపార్వతులకు ఉత్సవం నిర్వహించి ఆకాశదీపాన్ని వెలిగించారు. అయ్యప్ప స్వామికి పుష్పాభిషేకం నిర్వహించారు. స్థానిక శివాలయంలో భక్తులు దీపాలు వెలిగించారు.

● సీతారామపురం: ఘటిక సిద్దేశ్వరం, భైరవకోన, సీతారామపురంలోని శివాలయాల్లో పూజలు నిర్వహించారు. భైరవకోనలోని సొనవాన జలపాతంలో తెల్లవారుజాము నుంచే భక్తులు స్నానాలు చేసి, కార్తీక దీపాలు వెలిగించి భైరవ దుర్గాంబ భర్గలేశ్వర స్వామికి పూజలు నిర్వహించారు. అర్చకులు శివుడికి ప్రత్యేక రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు నిర్వహించారు. భక్తులు స్వామి వారికి ఇష్టమైన బిల్వపత్రాలు, నాగలింగపు పూలతో పూజల్లో పాల్గొన్నారు.

● వరికుంటపాడు: వరికుంటపాడు, కాకొల్లువారిపల్లి, కాంచెరువు, గణేశ్వరాపురం, పెద్దిరెడ్డిపల్లి ఆలయాల్లో పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు గోత్రనామాలతో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామివార్లకు గ్రామోత్సవం చేపట్టారు.

● దుత్తలూరు (ఉదయగిరి రూరల్): నర్రవాడ వెంగమాంబ పేరంటాలమ్మ ఆలయంలో లక్ష దీపోత్సవాన్ని నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, ప్రత్యేక పుష్పాలంకరణలతో కల్యాణోత్సవాన్ని చేపట్టారు. అనంతరం పల్లకీసేవ, శమివృక్షం కింద పార్వతీపరమేశ్వరులకు పూజలు చేపట్టారు. దొడ్డకొండపై వెంగమాంబకు అఖండ దీపోత్సవం నిర్వహించారు. దుత్తలూరు కొండపై ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేపట్టారు. గడ్డంవారిపల్లి అడవిపేరంటాలమ్మ ఆలయం, గండిపాళెం శ్రీసిద్ధేశ్వర స్వామి, కాశినాయనగడ్డ, అప్పసముద్రం, లింగాలదొనక్షేత్రం, జీ.అయ్యవారిపల్లి, ఆర్లపడియ శివాలయాల్లో స్వామివార్లకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అలంకరణలు చేపట్టారు. పలుచోట్ల అన్నదానం ఏర్పాటు చేశారు.

ఘనంగా ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి జన్మదినం

● ఏరియా వైద్యశాలలో మెగా రక్తదాన శిబిరం ● గ్రామాల్లో వేడుకల నిర్వహణ


కావలిలో రక్తదానం చేస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

కావలి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు కావలిలో ఘనంగా నిర్వహించారు. ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ, టీడీపీ పట్టణశాఖ ఆధ్వర్యంలో ఏరియా వైద్యశాలలో మెగా రక్తదాన శిబిరంను నిర్వహించారు. నేతలు, కార్యకర్తలు, అభిమానులు 102మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అలాగే ఐకాన్ సెల్ఫీ పాయింట్ వద్ద జన్మదిన కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో నేతలు గుత్తికొండ క్రిషోర్, జ్యోతి బాబూరావు, దగుమాటి మాల్యాద్రి రెడ్డి, మధుబాబు నాయుడు, పోట్లూరు శ్రీనివాసులు, బొట్లగుంట శ్రీహరినాయుడు, తటవర్తి రమేష్, తటవర్తి వాసు, తిరువీధి ప్రసాద్, నాయుడు రాంప్రసాద్ ఏరియా వైద్యశాల ఆర్ఎంవో ప్రమీల, బెజవాడ రవికుమార్, చవల రామకృష్ణ యేటూరు శివ, ఉన్నారు. పట్టణంలోని 10వ వార్డులో మేడికొండ సుకుమార్, యల్లంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. తలమంచి రవి, పూనూరు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, జవంగుల మల్లికార్జున్ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

జనసేన నేత సిద్దూ ఆధ్వర్యంలో బుడంగుంట, కరెంట్‌ఆఫీస్ ప్రాంతం, చెంచుగాని పాలెం ఎస్టీ కాలనీల పేదలకు సరుకులు పంపిణీ చేశారు.


బిట్రగుంట: దుప్పట్లు పంపిణీ చేస్తున్న నేతలు


అల్లూరు: కేక్ కట్ చేస్తున్న నాయకులు

● బిట్రగుంట: స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేశారు. అనంతరం బోగిరి ప్రభాకర్ అందజేసిన భోజన ప్యాకెట్లను విశ్వనాథ రావుపేట పంచాయతీ రామస్వామి పాలెం గిరిజన కాలనీవాసులకు పంపిణీ చేశారు. ముంగమూరు భవానీ ఎడ్యు కేషనల్ సొసైటీలోని పేదలకు కడనూతల కావ్యా యువదళం సభ్యుల ఆధ్వర్యంలో మాలేపాటి భోజన పొట్లాలను పంపిణీ చేశారు. బోగోలు టీడీపీ ఇన్‌చార్జి చిలకపాటి వెంకటేశ్వర్లు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో బీజేపీ మండల కన్వీనర్ ఎన్ఎస్ యాదవ్, టీడీపీ నేతలు యర్రం వెంకటేశ్వర్లురెడ్డి, గనిపినేని నాగరాజు, పార్వతి ఉన్నారు.

అల్లూరు: ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బండి శ్రీనివాసులు రెడ్డి, కృష్ణచైతన్య, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, మేడా కృష్ణారెడ్డి, మేడా శ్రీనివాసులు రెడ్డి, యరటపల్లి శేఖర్‌రెడ్డి, పరంధామరెడ్డి, బిట్రగుంట చైతన్య, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, ఎందేటి హరికృష్ణ, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పట్ల వైసీపీ నిర్లక్ష్యం : కాకర్ల

వింజమూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్యం వహించి, కక్షపూరిత ధోరణిలో వ్యవహరించిందని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో శుక్రవారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ వైసీపీ విద్యా వ్యవస్థలో అనేక మార్పులు చేసి, జీవో 117ను తీసుకుని వచ్చి విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిందన్నారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యాశాఖ మంత్రి నారా లోకే‌ష్‌ను అభ్యర్థించారు. లోకేష్ స్పందిస్తూ గత ప్రభుత్వంపై వ్యతిరేక గళాన్ని వినిపించి, వారి హక్కుల కోసం పోరాడి మార్పునకు నాంది పలికింది ఉపాధ్యాయులేనని, వారికి ఈ ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తుందన్నారు.

కాకర్లకు అభినందనలు

ఉదయగిరి రూరల్, నవంబరు 15: ఉపాధ్యాయుల సమస్యలను శాసనసభలో ప్రస్తావించి, వాటి పరిష్కారం కోసం విద్యాశాఖ మంత్రి లోకేష్‌బాబు హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు ఏపీ టీఎఫ్ నాయకులు షేక్ ఎండీ ఖాజా, ఓంకారం శ్రీనివాసరాజు ప్రకటనలో అభినందనలు తెలిపారు.

21మంచి నీటి ప్లాంట్లు మంజూరు: కలెక్టరు ఆనంద్

మర్రిపాడు, నవంబరు (ఆంధ్రజ్యోతి) 15: నియోజకవర్గానికి 21చోట్ల మంచినీటి ప్లాంట్లను మంజూరు చేస్తున్నట్లు కలెక్టరు ఓ.ఆనంద్‌రావు తెలిపారు. ఖాన్‌సాహెబ్ పేటలోని దర్గా ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి ప్లాంట్‌ను శుక్రవారం కేంద్ర రక్షణ శాఖమంత్రి సలహాదారులు గుండ్ర సతీష్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

కందుకూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎరువుల దుకాణాలు, విత్తనాల డీలర్ల దుకాణాలను శుక్రవారం మండల వ్యవసాయాధికారి వి.రాముతో కలిసి కావలి ఏడీఏ సీహెచ్ నాగరాజు పరిశీలించారు. ప్రైవేటు ఎరువుల వ్యాపారులు ఎంఆర్‌పీలకు మించి రైతుల వద్ద వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలక్ట్రానిక్ మిషన్ల ద్వారా ఎరువుల నిల్వ వివరాలు, గోదాముల నిల్వ ఉన్న ఎరువులను పరిశీలించారు. స్టాకులలో వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తించారు. అనంతరం వారు విత్తన దుకాణాలను తనిఖీలు చేసి లైసెన్సు ఉన్న కంపెనీల విత్తనాలను మాత్రమే విక్రయించాలన్నారు.

పుస్తక పఠనంతో ఉన్నత ఆలోచనలు

సంగం, నవంబరు 15: సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న వారంతా పుస్తక పఠనంతోనే ఉన్నత ఆలోచనలు వచ్చి ఉన్నత స్థాయికి చేరారని నేతాజీ జూనియర్ కాలేజి కరస్పాండెంట్ మదార్ భాషా తెలిపారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక గ్రంథాలయంల్లో పుస్తక ప్రదర్శన ప్రారంభించి పుస్తకాలను పరిశీలించారు. పుస్తక పఠనం వల్ల ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అవకాశం ఉన్నప్పుడు గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

● కావలి: పుస్తకం పఠనం అలవాటు చేసుకుంటే ప్రపంచ జ్ఞానాన్ని పెంచుకోవచ్చని న్యాయస్థానాల ఏపీపీ మృదుల తెలిపారు. స్థానిక వెంగళరావునగర్ గ్రంథాలయంలో శుక్రవారం నిర్వహించిన వారోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి సునీత, లోక్ అదాలత్ సభ్యులు మాలకొండారెడ్డి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

● అనంతసాగరం, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రత్యేక ర్యాలీ నిర్వహించి పాముఖ్యతను వివరించారు. అనంతరం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రంథపాలకుడు నారాయణరావు, శాంతిని కేతన్ స్కూల్ డెరక్టర్ గోలి ప్రభాకర్ పాల్గొన్నారు.

● ఏఎస్ పేట: స్థానిక గ్రంథాలయంలో శుక్రవారం గ్రంథాలయ అధికారి శ్రీనివాసరాజు, సర్పంచ్ భర్త షేక్ జిలాని బాషా కలిసి గ్రంథాలయ జిల్లా వారోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి వినాయత్ పాల్గొన్నారు.


సంగం: గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు, పాఠకులు

మందకృష్ణ మాదిగ పర్యటన జయప్రదం చేయడం


కలిగిరి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఈ నెల 24న నెల్లూరు మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి హాజరు అవుతారని సంఘం మండలాధ్యక్షుడు నందిపోగు వెంగళరావు తెలిపారు. స్థానిక ఆర్‌అండ్‌బీ బంగ్లాలో శుక్రవారం సంఘం సభ్యులతో జరిగిన సమావేశంలో ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి బిక్షాలు హాజరయ్యారు. మందకృష్ణ మాదిగ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పందిటి అంబేద్కర్, కొప్పర్తి కొండయ్య, గోచిపాతల వెంకటేశ్వర్లు, బొర్రా వెంగళరావు, గోచిపాతల ఆనందరావు, స్వర్ణకొండయ్య పాల్గొన్నారు.

రేపటి నుంచి అన్నప్రసాద వితరణ

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): ఎనర్రవాడలో ఉన్న షిరిడీ సాయిబాబా ఆలయంలో ఆదివారం నుంచి జనవరి ఒకటో తేదీ వరకు శ్రీలక్ష్మీవెంగమాంబ సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత అన్నప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు కార్యదర్శి మేడేపల్లి మాల్యాద్రి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 60 దాటిన వృద్ధులు, ఒంటరి మహిళలు, పురుషులు, మాల ధరించిన భక్తులు, దివ్యాంగులకు వితరణ ఉంటుందన్నారు.

వధూవరులకు మేకపాటి ఆశీర్వాదం

ఆత్మకూరు, నవంబరు 15: టీడీపీ పట్టణ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల చంద్రారెడ్డి కుమార్తె వివాహం ఇటీవల జరిగింది. ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నాయకుడు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం ఆత్మకూరులోని తుమ్మల చంద్రారెడ్డి స్వగృహానికి వచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు పాల్గొన్నారు.


ఇసుకతో దారిని బాగుచేస్తున్న పంచాయతీ కార్మికులు

శివాలయ దారికి మోక్షం

కలిగిరి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రధాన రహదారి సమీపంలో ఉన్న శివాలయం రోడ్డు బురదమయంగా ఉండేది. చిన్నపాటి వర్షం కురిసినా ఆలయ ప్రధాన ద్వారం వద్ద వర్షపు నీరుచేరి భక్తుల రాకపోకలకు ఇబ్బందులు కలిగేది. సమస్యను గుర్తించిన అధికారులు, పాలకులు శుక్రవారం ఆలయ ప్రధాన ద్వారం వద్ద మెరకగా ఇసుక తోలించి చదును చేయించారు. అలాగే పరిసరాల్లో పారిశుధ్య పనులు చేపట్టి బ్లీచింగ్ చల్లించారు.

● **నాలుగు రోజులుగా వీడని వర్షం**

లింగసముద్రం, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో మండలంలో నాలుగురోజుగా మోస్తరు వర్షం కురుస్తోంది. గురువారం వర్షం రాత్రి నుండి శుక్రవారం తెల్లవారుజాము వరకు జల్లులు పడుతూనే ఉన్నాయి. రోడ్లు వర్షపు నీరు నిలువడం, చిత్తడిగా ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

న్యూస్ బాక్స్

టీడీపీ సభ్యత్వ నమోదు

వలేటివారిపాలెం, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): చుండిలో శుక్రవారం నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కామినేని అశోక్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు కామినేని అశోక్, మేకల అశోక్, పాలెబోయిన శ్రీనివాసులు, కామినేని రాజేష్ పాల్గొన్నారు.

శనగ సాగుపై అవగాహన

వలేటివారిపాలెం, నవంబరు 15: ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం నిర్దేశించిన సాంకేతిక సలహాలతో రైతలు శనగపంటను సాగు చేయాలని కందుకూరు వ్యవసాయ సహాయ సంచాలకురాలు అనసూయ తెలిపారు. శాఖవరంలో శుక్రవారం రైతులకు మేలైన వ్యవసాయ సాగు పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఓ హేమంత్ భరత్‌కుమార్, గౌతమి పాల్గొన్నారు.

తీరంలో పటిష్ట బందోబస్తు

కావలి రూరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): తుమ్మలపెంట, కొత్తసత్రం సముద్రతీరంలో మెరైన్ సీఐ దాసరి ప్రసాద్, ఎస్ఐ కిషోర్ బాబు, రూరల్ ఎస్ఐ తిరుమలరెడ్డి పర్యవేక్షణలో శుక్రవారం పటిష్ట బందోబస్తు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా సముద్రస్నానానికి, పూజలకు వచ్చే భక్తులకు ప్రమాదాలు జరుగకుండా అప్రమత్తం చేశారు. కార్యక్రమంలో మెరైన్ ఏఎస్ఐ లక్ష్మీనారాయణ, రూరల్ పోలీసులు ఉన్నారు.

దాతల ఔదార్యం

కొండాపురం, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కొమ్మి పంచాయతీ రామానుజపురం దివ్యాంగురాలు పరుచూరు భూలక్ష్మమ్మకు హ్యాపీ సేవా సంస్థ సభ్యులు శుక్రవారం రూ.5వేలు, 25 కేజీల బియ్యంతో పాటు నూతన దుస్తులు అందజేశారు. వింజమూరు ఎంపీడీవో కె.శ్రీనివాసులు రెడ్డి కుమారుడు గౌతమ్ నిహన్ పుట్టినరోజు సందర్భంగా హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షుడు ఘణీ బాషాను ఎంపీడీఓ సంప్రదించారు. ఆయన సూచనల మేరకు దాత శ్రీనివాసులు రెడ్డి దంపతులతో పాటు కుమారుడు గౌతమ్ నిహన్‌లు భూలక్ష్మమ్మకు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

సర్వే పరిశీలన

ఆత్మకూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఎంపీడీవో ఐజాక్‌ప్రవీణ్ శుక్రవారం కరటంపాడు పంచాయతీ సాతానుపల్లిలో జరుగున్న సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సర్వే సిబ్బందితో మాట్లాడారు. అక్షరాస్యత సర్వే, ప్రభుత్వం పథకాల నగదు జమ చేసేందుకు ఎన్‌పీసీఐ ద్వారా బ్యాంకు లింకింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.

వారోత్సవాల ప్రారంభం

వింజమూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సహకారశాఖ కార్యాలయంలో శుక్రవారం 71వ సహకార వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి డివిజన్ అధికారి యలమందయ్య విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ సహకార వారోత్సవాలు ఈనెల 20వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉదయగిరి డివిజన్ అధికారి శ్రీనివాసులు, సీహెచ్.రమేష్‌బాబు, వింజమూరు బ్రాంచ్ మేనేజర్ ఏ.రామనారాయణ, సురేందర్‌రెడ్డి, సీఈవో మేకల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

వంద ఉత్తీర్ణత సాధించాలి

వలేటివారిపాలెం, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాదిలో కూడా 10వ తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని కందుకూరు డిప్యూటీ డీఈఓ జానకిరామ్ తెలిపారు. శాఖవరం హైస్కూల్‌ను శుక్రవారం డిప్యూటీ డీఈఓ జానకిరాం తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 మల్లికార్జునరావు, ప్రధానోపాధ్యాయులు చిన్నయ్య పాల్గొన్నారు.

నేలకొరిగిన వరిపైరు పరిశీలన

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



ఉదయగిరి రూరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): వర్షాలకు మండలంలోని గంగిరెడ్డిపల్లిలో నేలకొరిగిన వరి పైరును మండల వ్యవసాయాధికారి అంజనేయులనాయక్ పరిశీలించారు. శుక్రవారం ఆంధ్రజ్యోతిలో 'వదలని వాన.. నేలకొరిగిన వరి' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన ఆయన గ్రామానికి చేరుకొని నేలకొరిగిన వరి పైరును పరిశీలించి రైతులకు సలహాలు ఇచ్చారు. ఉదయగిరి సబ్‌డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలను గ్రామ వ్యవసాయ సహాయకులు సేకరించి నివేదిక అందజేస్తారన్నారు. పరిహారం కోసం ఆ నివేదికలను ఉన్నతాధికారులకు పంపుతామని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో రాజశేఖరరెడ్డి, వీఏఏలు పాల్గొన్నారు.

అవసరం మేరకు
ఎరువులు అందజేస్తాం

● విజయలక్ష్మీ ఏవో బిట్రగుంట



బిట్రగుంట, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మండల రైతులకు వ్యవసాయానికి ఏది అవసరమో వాటిని గుర్తించి వారి అభిప్రాయ ప్రకారం మేరకు మాత్రమే అందజేస్తామని మండల వ్యవసాయ అధికారి విజయలక్ష్మీ తెలిపారు.

ముఖాముఖి

? ఇటీవల కురిసిన వర్షాలకు నారుమడులు దెబ్బతిన్నాయా.

! మండలంలో 6వేల ఎకరాలకు సరిపడా 3వందల ఎకరాల్లో నార్లు పోసి ఉన్నాయి. ఏవీ దెబ్బతినలేదు.

? ఎన్ని ఎకరాల్లో రైతులు నార్లు పోసే అవకాశం ఉంది

! జక్కేపల్లి గూడూరు, బిట్రగుంట, నాగులవరం, ముంమూరు పంచాయతీలో నార్లు పోసి ఉన్నారు. మిగిలిన పంచాయతీలో 16 వేల ఎకరాలకు నార్లు పోయాల్సి ఉంది.

? యూరియా అందజేశారా.

! ప్రస్తుతం 100 టన్నుల యూరియా నాలుగు పంచాయతీలకు అందచేశాం. మిగిలిన పంచాయతీల రైతులు అడిగితే అందజేసేందుకు సిద్ధంగా ఉన్నాం.

పంటలు నష్టపోతే ఏ చర్యలు తీసుకుంటారు

! ప్రతిరైతు ఈ క్రాప్, పంట బీమా చేయించుకోవాలని పలుమార్లు తెలియజేశాం. ఎవరైనా ఉంటే నమోదు చేయించుకోండి.

మార్గదర్శకులు గణపతిరావు


మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు

కావలి టౌన్, నవంబరు 15: కమ్యూనిస్ట్ ఉద్యమ మార్గదర్శకులు కామ్రేడ్ చిమట గణపతిరావు అని సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పట్టణ ఎస్‌బీఐ సమీపంలోని కల్యాణ మండపంలో చిమట గణపతిరావు సంతాప సభ నిర్వహించారు. పూర్వ ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాసమూర్తి అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య వక్తలుగా ఆయనతో పాటు టీడీపీ పోలిట్ బ్యూరో మెంబర్ గురజాల మాల్యాద్రి పాల్గొన్నారు. ముందుగా గణపతిరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, ప్రజాశక్తి జర్నలిజం కాలేజ్ మాజీ ప్రిన్సిపాల్ ఉన్నం వెంకటేశ్వర్లు, మాదాల వెంకటేశ్వర్లు, గోగుల శ్రీనివాసులు, తాళ్లూరు మాల్యాద్రి, పెంచులయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ

సంగం, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల కార్యాలయంలో పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై శుక్రవారం ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈవోఆర్డీ ప్రసాదు అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేసి సూచనలిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతమ్మ, జడ్పీటీసీ లక్ష్మి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

1న పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కందుకూరు, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): పీడీఎస్‌యూ ఆవిర్భవించి 50ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబరు 1న కందుకూరులో కావలి, కందుకూరు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆహ్వాన సంఘం ప్రతినిధులు ఆర్.హరిబాబు, బ్రహ్మయ్యలు తెలిపారు. శుక్రవారం స్థానిక టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమ్మేళ లోగోను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు యల్ . రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

కోవూరులో కుండపోత

కోవూరు, నవంబరు15 (ఆంధ్రజ్యోతి): అల్పపీడన ప్రభావంతో శుక్రవారం కోవూరు పరిసర ప్రాంతాల్లో కుండపోత వర్షం కురిసింది. ఎడతెరపి లేకుండా వర్షం కురవడంతో రైతుల పొలం పనులకు ఆటంకం కలిగింది. కాలువలు, వాగులు పొంగి ప్రవహించాయి. భారీవర్షంతో జనజీవనం అతలాకుతలమైంది. తహసీల్దారు నిర్మలా నందబాబ లోతట్టు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రెవెన్యూ సిబ్బందికి వివరించారు.

● బుచ్చిరెడ్డిపాళెం : నగర పంచాయతీతోపాటు మండలంలో శుక్రవా రం ఉదయం నుంచి వర్షం దంచి కొట్టింది. దీంతో వీధులు, రోడ్లు, లోతట్టు ప్రాంతాలు, పొ లాలు జలమయమయ్యాయి. జనజీవనం స్తం భించింది. వర్షం ధాటికి బుచ్చి రోడ్లపై ఉన్న తోపుడు బండ్లు, మొబైల్ వ్యాపారులు అవస్థలు పడ్డారు.



కోవూరులో కుండపోతగా కురుస్తున్న వర్షం

విద్యుత్ బకాయిలపై దృష్టి పెట్టండి : డీఈ

మనుబోలు, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): పేరుకుపోయిన విద్యుత్ బకాయిలపై సిబ్బంది దృష్టి పెట్టాలని ట్రాన్స్‌కో డీఈ సుబ్రహ్మణ్యం కోరారు. మండలానికి కొత్తగా వచ్చిన సిబ్బందితో స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో బకాయిలు రూ. కోట్లలో ఉన్నాయన్నారు. సిబ్బంది బిల్లుల వసూళ్లలో చొరవచూపాలన్నారు. ఎక్కడా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈ అనీల్‌కుమార్, సబ్ ఇంజనీరు నాగార్జున, ఎల్ఐ రాజశేఖర్, లైన్‌మెన్‌లు, జేఎల్ఎంలు, ఎనర్జీ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

యంత్రాలతో పారిశుధ్య పనులతో సత్ఫలితాలు : ఎంహెచ్‌వో

నెల్లూరు(సిటీ), నవంబరు15(ఆంధ్రజ్యోతి): నెల్లూరులో యంత్రాలతో పారిశుధ్య పనులు చేపట్టడంతో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని ఎంహెచ్‌వో డాక్టర్ చైతన్య అన్నారు. శుక్రవారం నగరంలోని పలు ప్రాంతాల్లో జరాయి వాహనంతో డ్రైనేజీ కాలువల్లోని వ్యర్థాలను తీశారు. ఈ పనులను పర్యవేక్షించిన ఆయన మాట్లాడుతూ ఆశించిన మేర ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. కార్మికులతో చేయిస్తున్నప్పటికీ యంత్రాల వాడకం వల్ల వేగంగా ప్రజలకు పరిశుభ్రతను అందించవచ్చన్నారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున నగర వాసులు వ్యర్థాలను కాలువల్లో, రోడ్లపై వేయవద్దని, డస్ట్‌బిన్లలో వేసి వాహనాల్లోనే అందించాలని కోరారు.

ఆదినారాయణస్వామి ఆలయంలో నైవేద్యాల ఏర్పాటు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నెల్లూరు(సిటీ), నవంబరు15(ఆంధ్రజ్యోతి): నెల్లూరులో యంత్రాలతో పారిశుధ్య పనులు చేపట్టడంతో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని ఎంహెచ్‌వో డాక్టర్ చైతన్య అన్నారు. శుక్రవారం నగరంలోని పలు ప్రాంతాల్లో జరాయి వాహనంతో డ్రైనేజీ కాలువల్లోని వ్యర్థాలను తీశారు. ఈ పనులను పర్యవేక్షించిన ఆయన మాట్లాడుతూ ఆశించిన మేర ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. కార్మికులతో చేయిస్తున్నప్పటికీ యంత్రాల వాడకం వల్ల వేగంగా ప్రజలకు పరిశుభ్రతను అందించవచ్చన్నారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున నగర వాసులు వ్యర్థాలను కాలువల్లో, రోడ్లపై వేయవద్దని, డస్ట్‌బిన్లలో వేసి ఇంటింటికి వచ్చే కార్పొరేషన్ వాహనాల్లోనే అందించాలని కోరారు.

'పోలీసులు న్యాయం చేయడం లేదు'

నెల్లూరు(సాంస్కృతికం), నవంబరు 15(ఆంధ్రజ్యోతి) : తనపై హత్యాయత్నం చేయడమే కాక తన రైస్‌మిల్లు, ఆక్వా మ్యానిఫ్యాక్చరింగ్ యూనిట్‌ను కబ్జా చేస్తున్న వ్యక్తులపై ఫిర్యాదు చేస్తే పోలీసులు న్యాయం చేయడం లేదని బాధితుడు రవీంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకూరుపేట మండలం ఆదెమ్మ సత్రంకు చెందిన ఆయన శుక్రవారం జర్నలిస్టు భవన్‌లో విలేకర్లతో మాట్లాడుతూ మా గ్రామానికి చెందిన శ్రీధర్, సత్యంనాయుడు, కాసా మధునాయుడు, రాజేష్, మౌర్య అనేవారు ఈనెల 10న రైస్‌మిల్లులో పురుగుల మందు కొట్టుకుంటుండగా తనపై దాడి చేసి హత్యాప్రయత్నం చేశారన్నారు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదన్నారు. పోలీసు ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని తనకు, తన ఆస్తులకు రక్షణ కల్పించాలని కోరారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు(జడ్పీ), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): నగరంలోని తెలుగుగంగ సబ్‌స్టేషన్, రైతుబజార్, గోమతినగర్ సబ్‌స్టేషన్‌ల పరిధిలో లైన్ల మరమ్మతులు చేస్తున్నందున శనివారం ఉదయం 8గంటల నుంచి 1వరకు, బీవీనగర్ సబ్‌స్టేషన్‌లో 8.30 నుంచి 11.30వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ శ్రీధర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. దీంతో సంజయ్ గాంధీనగర్, శాంతినగర్, ఏవీకే ఎస్టేట్, డైకస్‌రోడ్డు, హౌసింగ్ బోర్డు కాలనీ, ఇందిరాగాంధీనగర్, బీవీనగర్, పడారుపల్లి, మాగుంట లేఅవుట్, సుందరయ్య కాలనీ, నజీర్‌తోట, కృష్ణానగర్, అశోక్‌నగర్, గోమతినగర్, హరనాథపురం, సర్వేపల్లి కాలువకట్ట ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

రేపు సాయిభక్తులు గొలగమూడి పాదయాత్ర

నెల్లూరు(సాంస్కృతికం), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): బాలాజీనగర్ అద్దాల మందిరం సాయి దర్బార్ ఆధ్వర్యంలో సాయి మాల ధరించిన భక్తులు ఆదివారం గొలగమూడి వెంకయ్య స్వామి ఆశ్రమానికి పాదయాత్ర చేపట్టినట్లు సాయిదర్బార్ అధ్యక్షుడు మధుసాయి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మందిరంలో సాయి నామ భజన కార్యక్రమం అనంతరం పాదయాత్ర కరపత్రాలు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఉదయం 6గంటల నుంచి సాయిభక్తులు సంకీర్తనలతో పాదయాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. పాదయాత్ర పాల్గొనే భక్తులు పురుషులు కాషాయం, లేదా తెలుపు వస్త్రాలు, మహిళలు కాషాయ వస్త్రాలు ధరించి పాల్గొనాలని కోరారు.

రేపు కార్తీక వన భోజనాలు

నెల్లూరు(సాంస్కృతికం), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): శాలివాహనుల సంక్షేమ భవన్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9గంటలకు కొత్తూరు అంబాపురంరోడ్డులో కార్తీక వనభోజనాలు నిర్వహిస్తున్నట్లు పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు పత్తిపాటి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి పెళ్లూరు సుమన్, ఉపాధ్యక్షుడు బెజవాడ శేషయ్యలు తెలిపారు. శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వనభోజనాలకు శాలివాహన కుమ్మరి కుటుంబాలు తరలిరావాలని కోరారు.

23 నుంచి ఈషా గ్రామోత్సవ క్రీడలు

నెల్లూరు(విద్య), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహించనున్న ఈషా గ్రామోత్సవ క్రీడలను ఈనెల 23, 24వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 9490894152, 9440535032ను సంప్రదించాలని తెలిపారు.

'గిరిజనుల పట్ల నిర్లక్ష్యం'

విడవలూరు, నవంబరు15(ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలకు ఇబ్బందులు పడుతున్న విడవలూరు ఇందిరా నగర్ కాలనీ గిరిజనుల పట్ల అధికారులు, పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అంబేడ్కర్ న్యాయ హక్కుల పోరాట సమితి జిల్లాధ్యక్షుడు శ్రీనివాసులు, దళిత సంఘం మహిళా నాయకురాలు పల్లం శేషమ్మ ఆరోపించారు శుక్రవారం కాలనీలో పర్యటించిన వారు గిరిజనులను పరామర్శించారు.. వర్షాలతో పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారికి ఆహార పొట్లాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్డా స్వామిదాసు తదితరులు పాల్గొన్నారు.

జనవరిలోగా పనులు పూర్తి చేయాలి

బుచ్చిరెడ్డిపాళెం (ఆంధ్రజ్యోతి): పంచాయతీలకు వచ్చే నిధులతో జనవరి 31లోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఎంపీడీవో తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులు, ఎంపీటీసీలు, మండల అధికారులు పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వీడీఏలకు గ్రామాల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ నారాయణరెడ్డి, మండల వ్యవసాయాధికారి సురేంద్రరెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ హరికృష్ణ, ఎంఈవో దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

● పుస్తకాలు.. విజ్ఞాన దీపికలు

విద్యార్థులకు పుస్తకాలు విజ్ఞాన దీపకలని జిల్లా రిసోర్సు సభ్యుడు గండికోట సుధీర్‌కుమార్ అన్నారు. శుక్రవారం బుచ్చి శాఖా గ్రంథాలయంలో జరిగిన వారోత్సవాలలో ఆయన పాల్గొన్నారు. ఈ వేడుకల్లో గ్రంథాలయ అధికారిణి కే. మంజులత, విద్యార్థుల, పాఠకులు పాల్గొన్నారు

వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



కోవూరు శివాలయంలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు



విడవలూరు : తుమ్మగుంట అయ్యప్ప ఆలయంలో అన్నదానం



ఇందుకూరుపేట : మైపాడు తీరంలో సముద్రస్నానం చేస్తున్న భక్తులు

బుచ్చిరెడ్డిపాళెం, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జొన్నవాడ కామాక్షితాయి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం భక్తులు ఉదయం, సాయంత్రం కార్తీక దీపాలు వెలిగించారు. ఉదయం ఆలయంలో అర్చకులు మల్లికార్జునస్వామికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, కామాక్షితాయికి శ్రీచక్ర నవావరణ పూజలు నిర్వహించారు. అలాగే కామాక్షితాయి సమేత మల్లికార్జునుడికి నిత్య కల్యాణం జరిపించారు. సాయంత్రం అమ్మవారికి సామూహిక కుంకుమార్చన. పల్లకీ సేవలు నిర్వహించి, అమ్మవారిని ఆలయం చుట్టూ ఊరేగించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. జొన్నవాడ ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయం ముందు కిచ్చుల తోరణం(చెట్టు కొమ్మలతో గుడిసె) దహనం చేశారు.

● శివలింగానికి సహస్ర ఘటాభిషేకం

కనిగిరి రిజర్వాయర్‌లో కొలువై ఉన్న శివలింగానికి కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం సహస్ర ఘటాభిషేకం నిర్వహించారు. రిజర్వాయర్‌వద్ద ఉన్న దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో జరిగినఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులే స్వయంగా వెయ్యి బిందెలతో జలాలను తీసుకువచ్చి శివలింగానికి అభిషేకం చేశారు. ముందుగా పాలభిషేకం చేశారు. అనంతరం భక్తులకు వన భోజనాలు ఏర్పాటు చేశారు.

● కామాక్షితాయి సేవలో సతీష్‌రెడ్డి

జొన్నవాడ ఆలయంలో శుక్రవారం కేంద్ర రక్షణ మంత్రి సాంకేతిక సలహాదారు గుండ్రా మల్లికార్జునస్వామి, కామాక్షితాయి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈవో శ్రీనివాసులురెడ్డి, అర్చకులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శేష వస్త్రాలతో సత్కరించారు. కాగా, జొన్నవాడలో జరిగిన కార్యక్రమాలకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఉభయకర్తగా వ్యవహరించారు.

● భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి

కోవూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని శివాలయాలు శివనామ స్మరణతో మార్మోగాయి. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు పూజలు చేశారు. స్థానిక కామాక్షి సమేత మల్లిఖార్జునస్వామి ఆలయంలో భక్తులు కార్తీకదీపాలు వెలిగించి పూజలు చేశారు. అర్చకుడు విశ్వనాథం సుబ్బరామయ్య భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. మోడేగుంటలోని నాగేశ్వరస్వామి ఆలయం, వేగూరులోని శ్రీరామ లింగేశ్వరస్వామి ఆలయం, పాటూరులోని సిద్దేశ్వరాలయాల్లో కూడా భక్తులు పూజలు చేశారు.

● తుమ్మగుంటలో అయ్యప్ప నామస్మరణ

విడవలూరు, నవంబరు15(ఆంధ్రజ్యోతి): స్వామిశరణం అయ్యప్పా... అంటూ భక్తుల నినాదాలతో దక్షిణ శబరిమలగా విరాజిల్లుతున్న తుమ్మగుంట క్షేత్రం మార్మోగింది. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని అయ్యప్ప ఆలయంలో శుక్రవారం లక్షబిల్వార్చనపూజలు, భజనలు, అభిషేకాలు చేశారు. ఆలయానికి ముందు బాగంలో మరకజ్యోతిని వెలిగించారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఆపదర్మ చైర్మన్ యర్రంరెడ్డి సుధాకర్‌రెడ్డి ఈవో యానాదయ్య, టీడీపీ నాయకులు అడపాల శ్రీధర్‌రెడ్డి, పాశం శ్రీహరిరెడ్డి, సమాది శ్రీనివాసులు, ఈదూరు సురేష్, మిట్టా అంకయ్య, సింహాద్రి అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

● శైవ క్షేత్రాల్లో రద్దీ

పొదలకూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలోని శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. వేకువ జాము నుంచే భక్తులు శివాలయాలకు పోటెత్తారు. పుణ్యస్నానాలు ఆచరించి మొక్కులు తీర్చుకున్నారు. పరమశివుడికి రుద్రాభిషేకాలు జరిగాయి. పొదలకూరులోని పురాతన శివాలయంలో భక్తులు కార్తీక దీపాలు పెట్టి, బ్రాహ్మణులకు వాయినాలు సమర్పించారు.

● కిటకిటలాడిన మైపాడు బీచ్

ఇందుకూరుపేట, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మైపాడు బీచ్‌లో కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం భక్తులతో కిటకిటలాడింది. వేకువ జాము నుంచే భక్తులు సముద్ర స్నానం ఆచరించి, సముద్రం ఒడ్డున కార్తీక దీపం వెలిగించి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

● పెంచలకోనలో..

రాపూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): పెంచలకోనలో కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఏకోత్తర సహస్ర (1001) కలశాభిషేకం, సాయంత్రం శ్రీవారి ఆలయ ఆవరణలో కృత్తిక దీపోత్సవంను ప్రధానార్చకులు, వేద పండితులు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దర్శనార్థం వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి తెలిపారు.

హరోం హర.. ఆలయాలకు పోటెత్తిన భక్తులు

● భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ వ్రతం ● దేవాలయల్లో కార్తీక దీపారాధన

నెల్లూరు(సాంస్కృతికం) నవంబరు 15(ఆంధ్రజ్యోతి): కార్తీక పౌర్ణమి సందర్భంగా నగరంలోని శైవ, వైష్ణవ ఆలయాల్లో శుక్రవారం కార్తీక దీప పూజలు, సత్యనారాయణ వ్రతం కనుల పండువగా జరిగాయి. జోరు వర్షంలోనూ భక్తులు కార్తీక దీపాలు వెలిగించడమే కాక నూనెలో చంద్ర దర్శనం చేసుకుని తరించారు. నగరంలోని మూలాపేట మూలస్థానేశ్వరాలయంలో తెల్లవారు జామునుంచే భక్తులు పాలభిషేకాల్లో పాల్గొన్నారు. సాయంత్రం కార్తీక దీపాల వెలుగుల్లో ఆలయం కళకళలాడింది. నూనెలో చంద్రదర్శనంకు భక్తులు బారులు తీరారు.

● రాజరాజేశ్వరి ఆలయంలో సుందరేశ్వర స్వామికి పాలాభిషేకాలు, మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, అనంతరం సామూహిక సత్యనారాయణ వ్రతం కనుల పండువగా జరిగింది. అన్నదాన పథకంకు భక్తులు రూ.లక్ష విరాళం అందజేశారు. రాహుకాల పూజల్లో భక్తులు కిటకిటలాడాయి. రాత్రి కార్తీక దీపారాధన, చంద్రదర్శనం కార్యక్రమాలు జరిగాయి. ఏపీ జెన్‌కో ఎండీ చక్రధర్‌రావు దంపతులు పాల్గొని పూజలు చేశారు. అమ్మవారికి కనుల పండువగా కుంభహారతులు జరిగాయి.

● శబరి శ్రీరామక్షేత్రంలో చైర్మన్ చెన్నూరు వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఉదయం అభిషేకాలు, సామూహిక సత్యనారాయణ వ్రతం, అన్నప్రసాదం, వితరణలు జరిగాయి. సాయంత్రం సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. అనంతరం కృతిక దీపం, సహస్ర దీపార్చనలు జరిగాయి. ఈ కార్యక్రమాలను అర్చకులు నరేష్‌స్వామి, చంద్రారెడ్డి, సుబ్బరాజు, తదితరులు పర్యవేక్షించారు.

● మహాత్మాగాంధీనగర్‌లోని కృష్ణమందిరంలో అభిషేకాలు, సామూహిక సత్యనారాయణ వ్రతం జరిగింది. భక్తులకు అన్నప్రసాద వితరణ, రాత్రి సహస్ర దీపార్చన వైభవంగా జరిగింది.

● అయ్యప్పగుడి నీలకంఠేశ్వరాలయం, నవాబుపేట, మల్లేశ్వరస్వామి, వాహబ్‌పేట, ఉమామహేశ్వరాలయం, సుజాతమ్మకాలనీ, ఉమాదేవి నాగేశ్వరస్వామి ఆలయం, ఉస్మాన్‌సాహెబ్‌పేట కాశీవిశ్వనాథస్వామి ఆలయాల్లో కార్తీక పౌర్ణమి అభిషేకాలు, పూజలు, కార్తీక దీపార్చనలు జరిగాయి.

● కార్తీక పౌర్ణమి సందర్భంగా పప్పులవీధి ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో ఉదయం అభిషేకాలు జరిగాయి. రాత్రి లంకా దహన కార్యక్రమాలతో అలంకరించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

● కార్తీక దీపోత్సవంలో విద్యార్థులు

నెల్లూరు(విద్య), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): నగరంలోని సరస్వతినగర్ డాక్టర్ కిషోర్స్ రత్నం పాఠశాలలో శుక్రవారం కార్తీక దీపోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి శివలింగాన్ని పూలతో సిద్ధం చేసి దీపాలతో అలంకరించారు. కార్తీక మాసంలో దీప ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియచేసేలా, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా చేసిన కార్తీకదీపాల కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం విద్యార్థులందరికీ విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ కృష్ణకిషోర్, వాసంతి కిషోర్, జనరల్ మేనేజర్ రామ్మూర్తినాయుడు, మేనేజర్ అజయ్‌సింగ్, ప్రిన్సిపాల్ మణిమాలలు శుభాకాంక్షలు తెలిపారు.

● 101 కొబ్బరి బోండాలతో అభిషేకం

నెల్లూరు(సాంస్కృతికం), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): బాలాజీనగర్‌లోని సీతారామస్వామి మందిరంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం వికాస్ ప్రజాహిత సేవా సమితి ఆధ్వర్యంలో ఉదయం 9గంటలకు శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వేంకటేశ్వరస్వామికి 101 కొబ్బరి బోండాలు (నారికేళ జలములతో) అభిషేకం జరిగింది. తొలుత మరకత గణపతికి అభిషేకం చేసి, భక్తులు పాలు పెరుగు, తేనె సుగంధ ద్రవ్యాలు, కొబ్బరిబోండాలు, స్వామివారికి సమర్పించుకుని వారి గోత్రనామాలతో అభిషేకం చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



శబరిశ్రీరామ క్షేత్రంలో సామూహిక సత్యనారాయణ వ్రతం



మూలాపేట శివాలయంలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు



కిషోర్ రత్నం స్కూల్‌లో కార్తీక దీపాలు వెలిగిస్తున్న విద్యార్థినిలు

ఆర్డీవో తనిఖీ

విడవలూరు, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): స్థానిక తహసీల్దారు కార్యాలయాన్ని శుక్రవారం కావలి ఆర్డీవో వంశీకృష్ణ తనిఖీ చేశారు. రికార్డుల గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న తరుణంలో రూమ్‌లు ఎలా ఉన్నయో పరిశీలించామన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ఆర్జీలను ఆన్‌లైన్ నమోదును త్వరిత గతిన పూర్తి చేయాలని తహసీల్దారు చంద్రశేఖర్‌ను ఆదేశించారు.

గిరిజన విద్యార్థుల ర్యాలీ

నెల్లూరు(హరనాథపురం), నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): బిర్సాముండా జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఐటీడీఏ ఆధ్వర్యంలో నగరంలో గిరిజన విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఐటీడీఏ కార్యాలయం నుంచి ఏసీ స్టేడియం వరకు సాగిన ఈ ర్యాలీలో నగర మేయర్ పొట్లూరి స్రవంతి పాల్గొన్నారు. బిర్సాముండా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఐటీడీఏ పీవో పరిమళ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

నెల్లూరు(విద్య), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న భౌతిక రసాయనశాస్త్ర ఉపాధ్యాయుడు ఏవీ.సుధాకర్‌ను ఏపీ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం నేతలు సన్మానించారు. నగరంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం జరిగిన అభినందన కార్యక్రమంలో ఫోరం జిల్లా అధ్యక్షుడు సీహెచ్‌వీ.ఫణికుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫోరం ప్రధాన కార్యదర్శి సురేఖ, నాయకులు టి.మస్తానయ్య, ఫోరం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇది కదా సమాజసేవ అంటే..!

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): నగరంలో మూడు రోజులుగా వానలు కురుస్తున్నాయి. వర్షపు నీటితో రోడ్లు నిండి పోయాయి. నగర వ్యాప్తంగా రోడ్లపై వున్న గుంతలు కనిపించక ప్రజలు ప్రమాదం వైపు అడుగులు వేస్తున్నారు. వాహనాలను నీటితో నిండిన గుంతల్లో దించుతూ, కింద పడుతూ గాయాల పాలవుతున్నారు. హరనాథపురం ప్రాంతంలో రోడ్డు పూర్తిగా గుంతలతో నిండిపోయింది. వాహనాలు పెద్ద పెద్ద గుంతల్లో దిగుతూ ప్రమాదాల బారిన పడటాన్ని గమనించిన ఒక వ్యక్తి మరో వ్యక్తి సహాయంతో గుంతలుకు అడ్డంగా రాళ్లు పెట్టడంతో పాటు ప్రమాదానికి సూచికగా మొక్కలను పెట్టారు. దీంతో అక్కడ ప్రమాదం ఉందని గమనించిన ప్రజలు పక్కకు వెళ్లారు.



గుంతల వద్ద మొక్కలు పెడుతున్న యువకుడు

4వ జనరేషన్ న్యూడిజైర్ కారు విడుదల

నెల్లూరు(సాంస్కృతికం), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): నగరంలో భార్గవి ఆటో మొబైల్ శుక్రవారం రాత్రి 4వ జనరేషన్ న్యూడిజైర్ కారును మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రాన్స్ పోర్టు ఇన్‌స్పెక్టర్ షేక్. ఎండీ రఫీ పాల్గొన్నారు. భార్గవి ఆటోమొబైల్స్ చైర్మన్ కొండా బలరామిరెడ్డి, ఎండీ నిరంజనల్‌రెడ్డి, ఈడీ ఈశ్వరరెడ్డి మాట్లాడుతూ మారుతీ సుజుకీ కార్లలో న్యూడిజైర్ అత్యాదునిక ఫీచర్లు కలిగిన కారని, దాని ఫీచర్లు వివరించారు. కంపెనీ సేల్స్ మేనేజర్లు, భార్గవి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



న్యూడిజైర్ కారును మార్కెట్‌లోకి విడుదల చేస్తున్న ప్రముఖులు

అవార్డుల ప్రదానం

నెల్లూరు(సాంస్కృతికం), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): భారత తొలి ప్రధాని నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవంగా దేశం మొత్తం జరుపుకుంటుందని యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యనిర్వాహణాధికారి బి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. పినాకినీ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, రత్నయ్య చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నెల్లూరులోని మినీ టౌనుహాలులో నిర్వహించిన బాలల దినోత్సవం ఆయన పాల్గొన్నారు. అనంతరం 25 మంది ప్రతిభ కలిగిన విద్యార్థులకు 'చాచా నెహ్రూ చెకుముకి' అవార్డులు ప్రదానం చేశారు. ఎస్‌వీఆర్ స్కూల్ విద్యార్థులతో బాల కవిసమ్మేళనం అలరించింది. ఈ కార్యక్రమంలో రచయిత మురళీమోహన్‌రాజు, బి.మురళీకృష్ణ, ఎస్‌వీ.రమేష్‌బాబు, అందె శ్రీనివాసులు, షేక్.రియాజ్‌బాషా, డాక్టర్ రాచపాలెం రఘు, చీదరాల చెన్నయ్య పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

24న ఆర్యవైశ్య సమావేశం



ఆహ్వాన పత్రికలతో ఆర్యవైశ్య నాయకులు

పొదలకూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): అనంతపురంలో ఈనెల 24న రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం సమావేశాన్ని నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు డీ శబరి వరప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన పొదలకూరులో పర్యటించారు. ఆర్యవైశ్య సంఘ నాయకులకు, కార్యకర్తలకు ఆహ్వానపత్రాలు అందచేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ సమావేశంలో యువజన సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరుగుతుందన్నారు. అనంతరం అభినందన సభ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఏ.చెంచయ్య, రాజా సురేంద్రబాబు, గుర్రం మీరా మధు, ఫైడా కామేష్ పాల్గొన్నారు.

కసుమూరు వీఆర్‌వోగా మునిబాబు

వెంకటాచలం, (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కసుమూరు పంచాయతీ ఇన్‌చార్జి వీఆర్‌వోగా వల్లెపు మునిబాబు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. సర్వేపల్లి వీఆర్‌వోగా పనిచేస్తున్న మునిబాబును కసు మూరుకు అదనపు వీఆర్‌వోగా నియమించారు.

నాణ్యతగా ఇళ్లు నిర్మించండి



ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న డీఈ

మనుబోలు, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): పేదల ఇళ్లను నాణ్యతగా నిర్మించాలని హౌసింగ్ డీఈ అహ్మద్ అన్నారు. మండలంలోని కాగితాలపూరులోని మిక్స్‌డ్ కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. లబ్ధిదారులే దగ్గరుండి నిర్మాణాలు జాగ్రత్తగా చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈ భాస్కర్‌రావు, ఎంపీడీవో జలజాక్షి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం ప్రారంభం

తోటపల్లిగూడూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): సచివాలయాన్ని కొత్తకోడూరు బిట్-2లో ఏర్పాటు చేసి వైసీపీ ప్రభుత్వం ప్రజల మనోభావాలను దెబ్బతీసిందని టీడీపీ సీనియర్ నాయకులు వీ గంగాధర్ పేర్కొన్నారు. మండలంలోని కోడూరు బిట్-1కి చెందిన సచివాలయాన్ని శుక్రవారం స్థానిక టీడీపీ నేతలు మహాలక్ష్మీపురం కేంద్రంగా ప్రారంభించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, గంగాధర్ మాట్లాడుతూ గతంలో వైసీపీ నేతలు అధికారం ఉందన్న ధీమాతో సచివాలయాన్ని,ఆర్‌బీకే, ఇతర కార్యాలయాలు, కొత్త కోడూరుకు మార్చారని దుయ్యబట్టారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర సహకారంతో మహాలక్ష్మీపురం సెంటర్‌కు మార్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో నేతలు పరంధామయ్య, ఆవుల మునిరత్నం, ఊటుకూరు అవినాష్, రమేష్, పామంజి దొరబాబు పాల్గొన్నారు.

కండలేరులో జన్‌జాతీయ గౌరవ దివాస్

రాపూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కండలేరు డ్యామ్ సమీపంలోని అంబేద్కర్ జూనియర్ కాలేజ్ ఆవరణంలో నెల్లూరు నెహ్రూ యువకేంద్రం వారి సౌజన్యంతో కామాక్షి మహిళా మండలి అధ్యక్షురాలు పి.రమణమ్మ అధ్యక్షతన జన్ జాతీయ దివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా రమణమ్మ మాట్లాడారు. దేశంలో గొప్ప సాంస్కృతిక వైవిధ్యం గిరిజన సంఘా లతో రూపొందించబడిందని దేశ చరిత్ర, అభివృద్ధిలో వీరిపాత్ర కీలకం అన్నారు. బిర్సా ముండా చేసిన గొప్ప పనులను వివరించారు. సంగం మండలం ఎస్టీ కాలనీకి చెందిన మల్లి మస్తాన్‌బాబు పర్వతారోహణ చేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ హైమావతి, పీఈటీ సుజాత, ప్రమీల, డైరెక్టర్ రమణయ్య, నెహ్రూ యువ కేంద్రం సభ్యులు హరీష్‌కుమార్, కండలేరు గురుకులం హెల్త్ సూపర్‌వైజర్ ఎ.గౌరీ తదితరులు పాల్గొన్నారు.

స్కూలు బస్సుకు త్రుటిలో తప్పిన ప్రమాదం

నెల్లూరురూరల్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): నెల్లూరు-ముత్తుకూరు రహదారిలో కాకుపల్లి, మాదరాజుగూడూరు గ్రామాల మధ్య ఓ స్కూల్ బస్సుకు శుక్రవారం త్రుటిలో ప్రమాదం తప్పింది. అందిన సమాచారం మేరకు.. ముత్తుకూరు మండలంలోని ఓ ప్రైవేట్ స్కూల్‌కు చెందిన బస్సు విద్యార్థులను ఎక్కించుకుని కాకుపల్లి నుంచి ముత్తుకూరు వైపు బయల్దేరింది. మాదరాజు గూడూరు వద్దకు వచ్చేసరికి ముందు వెళ్తున్న లారీని అధిగమించబోయి ప్రమాదానికి గురైంది. బస్సు అద్దాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనలో ఎవరికి ఏమి కాకపోవడంతో అందరు ఊపిరిపీల్చుకున్నారు. ఈ సంఘటనపై రూరల్ పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.



అమ్మవారికి బంగారు వైజయంతిమాల కానుక



అధికారులకు బంగారు వైజయంతి మాల అందజేస్తున్న దాతలు

టీటీడీ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ డీకే ఆదికేశవులునాయుడు కుమార్తె తేజస్విని, మనవరాలు చైతన్య శుక్రవారం తిరుచానూరులోని పద్మావతి అమ్మవారికి కానుకగా బంగారు వైజయంతి మాలను సమర్పించారు. డిప్యూటీ ఈవో గోవిందరాజన్‌ను కలిసి దాతలు ఈ ఆభరణాన్ని అందజేశారు. కార్యక్రమంలోసూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

- తిరుచానూరు, ఆంధ్రజ్యోతి



కార్తీక పౌర్ణమి గరుడసేవ



తిరుమలలో శుక్రవారం కార్తీక పౌర్ణమి గరుడసేవ వైభవంగా జరిగింది. సర్వాలంకార భూషితుడైన మలయప్పస్వామి సాయంత్రం 7 గంటలకు గరుడుడిపై ఆలయ మాడవీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఆహ్లాదకర వాతావరణంలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు, భక్తుల కర్పూర హారతులు, గోవిందనామస్మరణల నడుమ గరుడసేవ కనులపండువగా జరిగింది. కార్తీకమాసంలో నిర్వహించే గరుడసేవ కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కొన్నిచిరుజల్లులు పడటంతో ముందు జాగ్రత్తగా ఘటాటోపం కింద స్వామిని ఊరేగించారు. ఈ వాహనసేవలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

కార్తీక పౌర్ణమి సందడి



తిరుమలలో అఖిలాండం వద్ద దీపాలు వెలిగిస్తున్న భక్తులు

కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా శివాలయాల్లో సందడి నెలకొంది. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులతో ఆలయాలు రద్దీగా మారాయి. సాయంత్రం భక్తులు దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

- తిరుపతి (కల్చరల్), ఆంధ్రజ్యోతి



తిరుపతిలోని ఇందిరా మైదానంలో కార్తీక దీపాల వెలుగులు

తిరుమలలో మాత్రం వచ్చే నెల 15న

తిరుమలలో డిసెంబరు 15వ తేదీన కార్తీక పౌర్ణమి దీపోత్సవాన్ని నిర్వహించనున్నారు. సాధారణంగా తెలుగు సంప్రదాయం ప్రకారం ఈనెల 2వ తేదీన మొదలైన కార్తీకమాసం డిసెంబరు 1వ తేదీతో ముగుస్తుంది. ఆ ప్రకారం రాష్ట్ర మంతటా ఆలయాల్లో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలు జరిగాయి. ఇక, తమిళ సంప్రదాయం ప్రకారం కార్తీకం నవంబరు 17వ తేదీన మొదలై డిసెంబరు 15వ తేదీ వరకు ఉంటుంది. అదే రోజు పౌర్ణమి కూడా. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబరు ఒకటో తేదీతో కార్తీక నెల ముగిసినా.. తిరుమలలో మాత్రం తిరువణ్ణామలై దీపాన్ని అనుసరించి డిసెంబరు 15వ తేదీన పౌర్ణమి సందర్భంగా కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించనున్నారు. తిరుమల శ్రీవారి ఆలయంలో కైంకర్యాలు, పూజలన్నీ దాదాపు తమిళ సంప్రదాయంలోనే ఉంటాయి. దీంతో ఈ కార్తీకదీపోత్సవాన్ని కూడా ఎప్పటిలానే తమిళ సంప్రదాయం మేరకు డిసెంబరు 15న నిర్వహించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేస్తోంది. ఆ రోజున సాయంత్రం స్వామివారికి కైంకర్యాలు, నివేదనలు పూర్తయిన తర్వాత వంద కొత్త మూకుళ్లలో నేతి వత్తులతో దీపాలను వెలిగించి మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపు నిర్వహిస్తారు. వాటిని శ్రీవారి ఆలయం లోపల, బయట, పుష్కరిణి వంటి ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

ఒక్కడూ లేడా?



- రెండేళ్లలో 21,066 ట్యూబెక్టమీ ఆపరేషన్లు
- వేసెక్టమీకీ ముందుకురాని మగవాళ్లు
- నేడు ప్రపంచ వేసెక్టమీ దినోత్సవం

కుటుంబ నియంత్రణ పద్ధతులు మహిళలకు, పురుషులకు ఇద్దరికీ సంబంధించిన విషయం. అయితే కు.ని. శస్త్రచికిత్సలు మహిళలే చేసుకోవాలనే రీతిలో మగవాళ్లు ఉన్నారు. గడిచిన రెండేళ్లలో మహిళలకు 21,066 ట్యూబెక్టమీ ఆపరేషన్లు జరగ్గా.. వేసెక్టమీ చికిత్సకు ఒక్క పురుషుడూ ముందుకు రాలేదు. మహిళల కంటే మగవారికి చేసే చికిత్స చిన్నపాటిది. దీనికితోడు వీరు త్వరగా కూడా కోలుకునే అవకాశం ఉంది. అయినా, వీరు ముందుకు రావడంలేదు.

- తిరుపతి(వైద్యం), ఆంధ్రజ్యోతి

జిల్లాలో గతేడాది జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో 9,721, ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో 3,400 ట్యూబెక్టమీ... ఈ ఏడాది అక్టోబరు వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో 5,340, ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో 2,605 ట్యూబెక్టమీ శస్త్ర చికిత్సలు జరిగాయి. ఇలా 21,066 మంది మహిళలు ట్యూబెక్టమీ ఆపరేషన్లు చేసుకోగా.. ఈ రెండేళ్ల కాలంలో వేసెక్టమీ సర్జరీలు ఒక్కటి కూడా జరగలేదు. ఈ చికిత్సలకు మగవారు ముందుకు రావడం లేదంటే అది అవగాహన లోపమా లేదా భయమా అనేది ప్రశార్థకంగా మారింది. గతంలో మగవారికి వేసెక్టమీ చికిత్స చేయాలంటే చిన్నపాటి కోత చేసి శస్త్ర చికిత్స చేసేవారు. ఆధునిక పరిజ్ఞానంతో ప్రస్తుతం ప్రభుత్వాస్పత్రుల్లో కూడా ఎటువంటి కోత, కుట్లు లేకుండా అరగంట వ్యవధిలోనే వేసెక్టమీ శస్త్ర చికిత్సను పూర్తి చేస్తున్నారు. అనంతరం గంటలోనే యధావిధిగా ఇళ్లకు వెళ్లి మరుసటి రోజు నుంచి దినసరి పనులను, ఉద్యోగాలు చేసుకునే అవకాశం కూడా ఉంది. ఆస్పత్రిలో అడ్మిషన్‌లో ఉండాల్సిన పనిలేదు. అయినప్పటికీ వేసెక్టమీకి మగ వారు ముందుకు రాకపోతుండటంతో మహిళలే ట్యూబెక్టమీ శస్త్ర చికిత్సలు చేయించుకోవాల్సి వస్తోంది. మహిళలయితే కనీసం రెండు రోజుల వరకు విశ్రాంతిలో ఉండాలి. కానీ కాన్పుల అనంతరం ఎలాగు విశ్రాంతి తీసుకుంటారు కదా అదే సమయంలో ట్యూబెక్టమీ శస్త్ర చికిత్స కూడా చేసుకుంటే సరిపోతుందిలే అని మగవారు తప్పించుకునే ధోరణితో కేవలం ఈ గర్భనిరోధక చికిత్సలకు మహిళలనే ముందుకు నెడుతున్నారు. దీంతో వేసెక్టమీ చికిత్సలకు ఏ ఒక్కరూ ముందుకు రావడం లేదు. కాగా, లింగ వివక్షతో కొందరు.. వేసెక్టమీపై అవగాహన లేక మరికొందరు మగవాళ్లు ముందుకు రావడం లేదని కొందరు వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.

ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పిస్తున్నాం



కుటుంబ నియంత్ర పద్ధతుల్లో భాగంగా ట్యూబెక్టమీ, వేసెక్టమీ పద్ధతులపై అన్నీ పీహెచ్‌సీల పరిధిలో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం. క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి భార్యాభర్తలకు అవగాహన కల్పిస్తున్నారు. కానీ వేసెక్టమీ చికిత్సలకు ఒక్కరూ ముందుకు రావడం లేదు. వేసెక్టమీ వల్ల దాంపత్య జీవితానికి ఎటువంటి ఇబ్బందులు ఉండవనే విషయాన్ని మగవాళ్లు తెలుసుకోవాలి. వేసెక్టమీ చికిత్సలకు ముందుకు రావాలి. అప్పుడే మహిళలకు కూడా ఆరోగ్య పరంగా కొంత ఉపశమనం ఉంటుంది.

- డాక్టర్ శ్రీహరి, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి

సులభ పద్ధతుల్లో వేసెక్టమీ



వేసెక్టమీ అంటే భయపడే రోజులు పోయాయి. ఇప్పుడు కోత, కుట్లు లేకుండానే సులువుగా నిమిషాల వ్యవధిలోనే వేసెక్టమీ చికిత్సను పూర్తి చేస్తున్నాం. మరుసటి రోజునే యధావిధిగా వారి పనులు చేసుకునే వీలుంటుంది. శారీరక కలయికకు మాత్రం మూడు నెలలు కండోమ్‌లను ఉపయోగించడం సురక్షితం. లేకపోతే మళ్లీ గర్భం వచ్చే అవకాశాలు అరుదుగా ఉంటాయి. గర్భనిరోధక పద్ధతులు మహిళల కోసమే అనే అపోహ వీడి, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మగవాళ్లు వేసెక్టమీ సర్జరీలకు ముందుకు రావాలి.

- డాక్టర్ పార్థసారథిరెడ్డి, ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి సూపరింటెండెంట్

టమోటా లారీ దగ్ధం

- ఇద్దరికి గాయాలు



పాకాల, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): పాకాల మండలం గుంతగానుకి లోతువంక సమీపంలో శుక్రవారం రాత్రి టమోటా లారీ బోల్తాపడి దగ్ధమైంది. చిత్తూరు వైపు నుంచి తిరుపతికి టమోటా లోడుతో వేగంగా వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఆ వెంటనే మంటలు వ్యాపించడంతో లారీ కాలిపోయింది. లారీ డ్రైవర్, క్లీనర్ నాగరాజు, పుల్లయ్య తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను నేషనల్ హైవే అంబులెన్స్ సిబ్బంది తిరుపతి రుయాస్పత్రికి తరలించారు. అగ్నిమాపక కేంద్రం సిబ్బంది సంఘటనా స్థలానికి వెళ్లి మంటలను అదుపుచేశారు. ఈ సంఘటనతో రాకపోకలకు గంటపాటు అంతరాయం కలిగింది. ప్రమాద స్థలాన్ని సందర్శించి పోలీసులు కేసు నమోదు చేశారు.

జిల్లాలో జోరువాన

తిరుపతి(కలెక్టరేట్) నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో శుక్రవారం ఉదయం వరకు జిల్లాలో పలు ప్రాంతాల్లో జోరువాన కురిసింది. మూడు రోజులుగా వర్షం విడతల వారీగా పడుతూనే ఉంది. పలు ప్రాంతాల్లో కాలువలు పొంగి, వీధులు జలమయమయ్యాయి. చిట్టమూరు 73.8మి. మీ. శ్రీకాళహస్తి 62.2, తొట్టంబేడు 60.2, దొరవారిసత్రం 53.8, వాకాడు 48.2, సూళ్లూరుపేట 41.8, ఓజిలి 37.2, వరదయ్యపాళెం 35.4, వెంకటగిరి, రేణిగుంట 27.6, ఏర్పేడు 27.4, డక్కిలి 27, పెళ్లకూరు, తిరుపతి అర్బన్ 23.8, బుచ్చినాయుడుకండ్రిగ 20.2 వర్షపాతం నమోదైంది.

డిసెంబరు నాటికి పీజీఆర్ఎస్ అర్జీలను పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి(కలెక్టరేట్), నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ శాఖకు సంబంధించి పీజీఆర్ఎస్ అర్జీలను డిసెంబరు నెలాఖరులోగా పరిష్కరించాలని కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం ఆయన రెవెన్యూ అంశాలపై సమీక్షించారు. భూ సంబంధిత అర్జీల పరిష్కారంతో గ్రామాల్లో చాలా వరకు సమస్యలు తీరుతాయన్నారు. భూముల సర్వే సక్రమంగా చేపట్టాలన్నారు. 22ఏ పెండింగ్ ప్రతిపాదనలుంటే వాస్తవ విషయాలతో నివేదిక అందించాలన్నారు. ఇసుక రవాణా విషయంలో ప్రజలను ఇబ్బంది పెట్టవద్దన్నారు. కార్యక్రమంలో జేసీ శుభం బన్సల్, డీఆర్వో నరసింహులు, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్రమీనా, ఆర్డీవోలు భానుప్రకాష్‌రెడ్డి, కిరణ్మయి, జిల్లా సర్వే అధికారి అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

30నాటికి మూడు ఇసుక పంపిణీ పాయింట్లు

ఈనెల 30వ తేదీ నాటికి మూడు ఉచిత ఇసుక (డిస్టిలేషన్) పంపిణీ పాయింట్లు అందుబాటులోకి రానున్నాయని కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. విజయవాడ నుంచి భూగర్భ గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్‌కుమార్ మీనా, కమిషనర్ ప్రవీణ్‌కుమార్ వర్చువల్ విధానంలో చేపట్టిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడారు. పెళ్లకూరు మండలం పుల్లూరు, పాలచ్చూరు, కోట మండలం గూడలిలో 1.37లక్షల టన్నుల ఇసుక లభ్యమవుతోందన్నారు.

గురుకులంలో కొనసాగుతున్న వైద్య శిబిరం

సత్యవేడు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): సత్యవేడు ఎంజేపీబీ బాలుర గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం కొనసాగుతోంది. పాఠశాలలో 60 మంది విద్యార్థులు గురువారం జ్వరం బారిన పడిన విషయం తెలిసిందే. సత్యవేడు ప్రభుత్వాస్పత్రిలో వైద్య సేవలు పొందిన పలువురు శుక్రవారం సాయంత్రం డిశ్చార్జి కాగా, కొంతమందిని వారి తల్లితండ్రులు ఇళ్లకు తీసుకెళ్లారు. మరో పదిమందికి తాజాగా జ్వరం సోకినట్లు తెలిసింది. డాక్టర్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో పాఠశాలలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. మంత్రులు సవిత, సత్యకుమార్ వేర్వేరుగా కలెక్టర్ వెంకటేశ్వర్‌తో ఫోన్‌లో మాట్లాడి ఇక్కడి పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగించుకుని ఎమ్మెల్యే ఆదిమూలం నేరుగా ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుని విద్యార్థులను పరామర్శించారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తమైతే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సిబ్బందిని హెచ్చరించారు. మరో వైపు ఎంపీడీవో చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి మునిరవికుమార్ ఆధ్వర్యంలో పాఠశాలలో పారిశుధ్య చర్యలను ముమ్మరం చేశారు. వైసీపీ ఇన్‌చార్జి నూకతోటి రాజేష్, మండల కన్వీనర్ సుశీల్‌కుమార్ రెడ్డి తదితరులు ఆస్పత్రికి చేరుకుని విద్యార్థులను పరామర్శించారు.

ఒక్కొక్కటిగా వెలుగులోకి..

- క్షేత్రస్థాయి పరిశీలనలోనేతేటతెల్లమవుతున్న అక్రమాలు
- మరో మూడు రోజుల పాటు కొనసాగనున్న విచారణ
- దాదాపు వంద అనుమానిత ఆస్తులకు కొలతలు
- టీడీఆర్ లింక్డ్ ఆస్తులపై ప్రత్యేక దృష్టి

తిరుపతి, నవంబరు15 (ఆంధ్రజ్యోతి): తిరుపతి నగర పాలక సంస్థలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పూర్వ అధికారులపై విచారణ కమిటీ శుక్రవారం క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లింది. అనంతపురం రీజనల్ డైరెక్టర్ విశ్వనాథ్ నేతృత్వంలో మూడు బృందాలుగా విడిపోయి అనుమానిత ఆస్తులకు కొలతలు వేశారు. ముఖ్యంగా మాస్టర్ ప్లాన్ రోడ్లు వేసిన చోట, టీడీఆర్ లింక్డ్ ఆస్తులపై ప్రత్యేక దృష్టిపెట్టారు. అడ్డగోలుగా పన్నులు వేయడం, తగ్గించడం వంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న గత రెవెన్యూ అధికారి కేఎల్ వర్మకు సంబంధించిన రికార్డులను గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో విచారణ బృందం పరిశీలించింది. వాటి ఆధారంగా శుక్రవారం క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లినప్పుడు పలు అక్రమాలు వెలుగుచూసినట్లు తెలిసింది. మూడు బృందాలు కలిపి దాదాపు వంద ఆస్తులకు సంబంధించి కొలతలు వేసి, వాటిని మళ్లీ రికార్డులను ముందు పెట్టుకుని పరిశీలిస్తున్నారు. టీడీఆర్ బాండ్ల కోసం రెసిడెన్షియల్ ఆస్తులను కమర్షియల్ కింద మార్చారన్న ఆరోపణల నేపథ్యంలో వాటిని లోతుగా పరిశీలిస్తున్నారు. ఈ వ్యవహారం కొందరు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల మెడకు చుట్టుకోనుందన్న ప్రచారం జరుగుతోంది. అదేవిధంగా గత మేనేజర్ చిట్టిబాబు, డీఈ విజయకుమార్ రెడ్డిపై వచ్చిన ఆరోపణలపైనా విచారించేందుకు సిద్ధమవుతున్నారు. ఇష్టారాజ్యంగా బిల్లులు చెల్లింపులు చేసినట్లు గుర్తించారు. జగనన్న విద్యాదీవెన కార్యక్రమంలో స్నాక్స్ కోసం రూ.33లక్షల బిల్లులు చెల్లింపు జరిగినట్లు గుర్తించారు. రెండు బిల్లులుగా ఆ మొత్తాన్ని ఓ ఈవెంట్ కాంట్రాక్టర్‌కు ముట్టజెప్పినట్లు తెలిసింది. వీటిపైనా ఆరాతీస్తున్నారు.

లోతుగా విచారిస్తున్నాం

డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్స్ (డీఎంఏ) ఆదేశాల మేరకు విచారణ నిమిత్తం మూడు బృందాలు తిరుపతికి చేరుకున్నాం. శుక్రవారం క్షేత్రస్థాయి పరిశీలన చేశాం. రికార్డులను ముందు పెట్టుకుని వాటిని లోతుగా విచారణ చేస్తున్నాం. అప్పుడే స్పష్టత వస్తుంది. విచారణలో సిబ్బంది సహకరిస్తున్నారు. మరో మూడు రోజుల పాటు విచారణ చేసి, పూర్తి నివేదికను డీఎంఏకు అందజేస్తాం.

- విశ్వనాథ్, రీజనల్ డైరెక్టర్



కపిలతీర్థంలో
వేడుకగా అన్నాభిషేకం

తిరుపతిలోని కపిలతీర్థంలో శుక్రవారం స్వామివారికి అన్నాభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఏకాంతంగా అన్నాభిషేకం, దీపారాధన చేశారు. ఈ ఉపచారాలన్నీ అర్చకస్వాములే ఏకాంతంగా నిర్వహించడం విశేషం. భక్తులు ఎవరికీ ప్రవేశంలేదు. సాయంత్రం 4 నుంచి 6 గంటల మధ్య భక్తులకు అన్నలింగదర్శనం కల్పించారు. రాత్రి 8 గంటల తర్వాత పుష్కరిణిలో అన్నవిగ్రహాలకు పూజలు నిర్వహించారు.

- తిరుపతి(కల్చరల్), ఆంధ్రజ్యోతి

అన్నాలంకారంలో వాల్మీకేశ్వరుడు

నాగలాపురం మండలం సురుటుపల్లె పల్లికొండేశ్వరాలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్నాభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయ ప్రధాన అర్చకుడు కార్తికేశన్ గురుకుల్ పరివార దేవతా మూర్తులకు ప్రత్యేక అభిషేకాదికార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం మూలమూర్తి వాల్మీకేశ్వరస్వామిని దాతలు అందించిన అన్నంతో అలంకరించి అన్నాభిషేకాన్ని నిర్వహించారు. స్వామివారి సన్నిధిని వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు. అభిషేకించిన కొంత అన్నాన్ని భక్తులకు ప్రసాదంగా పంచిపెట్టారు. అనంతరం అరుణా నదిలో అన్నాన్ని నిమజ్జనం చేశారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ ఈవో లత పర్యవేక్షించారు.

- నాగలాపురం, ఆంధ్రజ్యోతి





కపిలతీర్థంలోని శివాలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు



తిరుపతి నరసింహతీర్థం రోడ్డులోని శివాలయం వద్ద..



కపిలతీర్థం జలపాతం వద్ద సందడి

సందడిగా కపిలతీర్థం

కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం తిరుపతిలోని కపిలతీర్థం సందడిగా మారింది. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల శివనామ స్మరణతో మార్మోగింది. కపిలతీర్థం కూడలి వద్ద పోలీసులు భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వాహనాలు ఆపుతూ రోడ్డు దాటించారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని బస్టాండు నుంచి వచ్చే వాహనాలను ప్రకాశం పార్కు నుంచి రుయాస్పత్రి మీదుగా దారి మళ్లించారు. సాయంత్రం ఇక్కడితో పాటు శివాలయాల్లో కార్తీక దీపాలు వెలగించారు.

- తిరుపతి(కపిలతీర్థం), ఆంధ్రజ్యోతి



దీపాలు వెలిగిస్తున్న భక్తులు



పుష్కరిణిలో భక్తుల సెల్ఫీ



కార్తీకదీపం వెలిగిస్తూ..

యోగుల కొండపై..

కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం వడమాలపేట మండలం యోగుల కొండపై కొప్పెర దీపాన్ని వెలిగించారు. 1503 కిలోల నెయ్యితో, ఆరు అడుగుల కొప్పెర దీపాన్ని ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రతాప్ స్వామి వెలిగించారు. దీప దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు.

- వడమాలపేట, ఆంధ్రజ్యోతి





తిరుమలలో కార్తీక దీప వెలుగులు

తిరుమల శ్రీవారి ఆలయ ప్రాంతం శుక్రవారం కార్తీక దీప వెలుగులను సంతరించుకుంది. గరుడ వాహనసేవను కూడా నిర్వహించిన క్రమంలో తిరుపతి, తిరుమల స్థానికులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అఖిలాండం వద్ద నేతి దీపాలను వెలిగించి పూజలు చేశారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి



నాయుడుపేట వద్ద స్వర్ణముఖినది వద్ద..





శ్రీకాళహస్తీశ్వరాలయ ఆవరణలో..., శ్రీకాళహస్తి వద్ద స్వర్ణముఖి నదిలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

స్వర్ణముఖి నదిలో కార్తీక దీపాలు

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ నెలకొంది. ముక్కంటి ఆలయ రెండో గేటు వద్ద భక్తులు పెద్దసంఖ్యలో నేతి దీపాలను వెలిగించి ముక్కంటికి అర్పించారు. పుణ్య స్వర్ణముఖి నదిలో దీపాలు వెలిగించి గంగాదేవికి సమర్పించారు. ముక్కంటి ఆలయ పరిసరాలు, స్వర్ణముఖినదీ తీరప్రాంతం ఎటు చూసినా నేతి దీపపు కాంతులతో ఆధ్యాత్మిక ప్రకాశించింది. శుక్రవారం సుమారు 30వేలమంది భక్తులు దర్శించుకుంటున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

- శ్రీకాళహస్తి, ఆంధ్రజ్యోతి

ఇసుక సరఫరాకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి(కలెక్టరేట్), నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఇసుక సరఫరాకు ప్రైవేటు ఏజెన్సీల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ వెంకటేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తక్కువ పరిమాణంలో ఇసుక వినియోగించే వారి కోసం జిల్లాలో మూడుచోట్ల డిపోలను ప్రైవేటు ఏజెన్సీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. తిరుపతి అర్బన్‌కు సంబంధించి కాటన్‌మిల్ వద్ద(టన్ను ధర రూ.640), రేణిగుంటకు గాజులమండ్యం వద్ద (రూ.675), తిరుపతి రూరల్‌కు అవిలాల వద్ద(రూ.635) ప్రభుత్వ నిబంధనలకు లోబడి నిర్ణయించిన ధరలకు ఇసుక అమ్మాల్సి ఉంటుందని వివరించారు. ఆసక్తి గలవారు ఈనెల 20వ తేది సాయంత్రం లోపు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మరిన్ని వివరాలకు 9100688839ను సంప్రదించవచ్చునని ఆయన పేర్కొన్నారు.

22 కిలోల గంజాయి స్వాధీనం

ఇద్దరి అరెస్టు



అలిపిరి పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

తిరుపతి(నేరవిభాగం), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): తిరుపతి జిల్లాలో శుక్రవారం వేర్వేరుగా చోట్ల 49 కిలోల గంజాయి పట్టుకున్నారు. నగర పరిధిలోని ఆటోనగర్‌లో అలిపిరి పోలీసులు 22 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేశారు. నగర డీఎస్పీ వెంకటనారాయణ కథనం మేరకు.. చిత్తూరు జిల్లా తవణంపల్లె మండలం గాజులపల్లికి చెందిన మాదరపు మాధవ ఆటోడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. చంద్రగిరి మండలం నరసింగాపురానికి చెందిన తోటి సందీప్‌తో కలిసి తిరుపతిలోని అలిపిరి, ఆటోనగర్‌ను కేంద్రంగా చేసుకుని గంజాయి విక్రయిస్తున్నారు. సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఆటోనగర్ బస్టాప్ వద్ద గంజాయి విక్రయిస్తుండగా రహస్య సమాచారం మేరకు అలిపిరి సీఐ రాంకిషోర్ సిబ్బందితో కలసి వెళ్లి పట్టుకున్నారు. మాధవ నుంచి 12 కిలోలు, సందీప్ నుంచి 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వీరిద్దరినీ అదుపులోకి తీసుకుని, ఆటోను సీజ్ చేశారు. గంజాయి ఎక్కడి నుంచి తెస్తున్నారు? ఎవరు సరఫరా చేస్తున్నారనే వివరాలు త్వరలో వెల్లడిస్తామని డీఎస్పీ చెప్పారు.

నాగలాపురంలో 12 కిలోల పట్టివేత

- ముగ్గురు తమిళనాడువాసులకు రిమాండ్?

నాగలాపురం, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): గంజాయి తరలిస్తూ పట్టుబడిన కేసులో ముగ్గురు తమిళనాడువాసులను రిమాండుకు తరలించినట్లు సమాచారం. శుక్రవారం నాగలాపురం బైపాస్ రోడ్డులో పోలీసులు నిర్వహించిన నాకాబందీలో అనుమానాస్పదంగా ఉన్న ముగ్గురు తమిళనాడుకి చెందిన వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. వీరి నుంచి 12 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకుని నిందితులను సత్యవేడు కోర్టుకి తరలించి రిమాండ్‌కి తరలించినట్లు సమాచారం. దీనిపై పోలీసులు సాయంత్రం 3 గంటలకు మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు. అయితే సమావేశం రద్దు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి నిందితుల వివరాలను తెలుసుకునేందుకు ఎస్ఐ సునీల్‌కుమార్‌ను సంప్రదించగా, ఆయన నిరాకరించారు.

రైల్వే స్టేషనులో 15.124 కిలోల గంజాయి స్వాధీనం



రైల్వే స్టేషన్‌లో బ్యాగులు తనిఖీ చేస్తున్న రైల్వే పోలీసులు

తిరుపతి(నేరవిభాగం/సెంట్రల్), నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): తిరుపతి రైల్వే స్టేషన్ లో శుక్రవారం జీఆర్పీఎఫ్, ఆర్పీఎఫ్ దళాలు నిర్వహించిన 'ఆపరేషన్ నార్కోస్' సక్సెస్ అయింది. లగేజీ కౌంటర్లు, పార్శిల్ కార్యాలయాలు, వివిధ రైళ్లు, ప్లాట్‌ఫారాలపై ఏకకాలంలో తనిఖీలు చేపట్టి రూ.3.78 లక్షల విలువ చేసే 15.124 కిలోల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. తిరుపతి స్టేషన్ నుంచి గంజాయి తరలిపోతుందనే సమాచారంతో జీఆర్పీఎఫ్ సీఐ ఆశీర్వాదం, ఎస్ఐలు ధర్మేంద్ర, రాంబాబు, ఏఎస్ఐ మునిరాజ, డాగ్ హ్యాండ్లర్ యానాదిరావు సిబ్బందితో కలసి ఐదారు గంటల పాటు తనిఖీలు చేపట్టారు. నాలుగో ప్లాట్‌ఫారం వద్ద గుర్తు తెలియని వ్యక్తులు వదలి వెళ్లిన ట్రాలీ, కళాశాల బ్యాగుల్లో గంజాయిని ఆర్పీఎఫ్‌కు చెందిన జాగిలం వాయు గుర్తించింది. 15.124 కిలోల గంజాయిని సీఆర్పీఎఫ్ బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. గంజాయి, నిషేధిత వస్తువులు కనిపిస్తే రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ ఆశీర్వాదం కోరారు. తిరుపతి అర్బన్ తహసీల్దార్ భాగ్యలక్ష్మి తనిఖీల్లో పాల్గొన్నారు.

18 నుంచి రేణిగుంట మీదుగా
శబరిమలైకు ప్రత్యేక రైళ్లు

తిరుపతి(సెంట్రల్), నవంబరు15 (ఆంధ్రజ్యోతి): అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం సికింద్రాబాదు, మచిలీపట్నం నుంచి కొల్లం మధ్య శబరిమలైకి ఈనెల 18 నుంచి నాలుగు ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

- మచిలీపట్నంలో ఈనెల 18, 25 తేదీల్లో ప్రత్యేక రైళ్లు(07145-07146) మధ్యాహ్నం 3.15 గంటలకు బయలుదేరి న్యూగుంటూరు, తెనాలి, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, సేలం, కోయంబత్తూరు, పాల్‌కాడ్ మీదుగా మరుసటి రోజు రాత్రి 9.20 గంటలకు కొల్లంకు చేరుకుంటాయన్నారు. కొల్లంలో ఈనెల 20, 27 తేదీల్లో తెల్లవారుజాము 2.30 గంటలకు బయలుదేరి ఇదే మార్గంలో మరుసటి రోజు ఉదయం 7 గంటలకు మచిలీపట్నం చేరుకుంటాయని వివరించారు.
- ఈనెల 22, 29 తేదీలలో ప్రత్యేక రైళ్లు (07143, 07144) మౌలాలిలో ఉదయం 11.30 గంటలకు బయలుదేరి చర్లపల్లి, జనగామ్, మహబూబాబాద్, డోర్నకల్లు, ఖమ్మం, విజయవాడ, తెనాలి, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, తిరుపూరు, కోయంబత్తూరు, త్రిసూర్, అలువ, ఎర్నాకులంటౌన్, ఎట్టుమనూర్, కొట్టాయం, చెంగనచ్చేరి, తిరువళ్ల, చెంగనూరుల మీదుగా కయన్‌కుళ్లంకు మరుసటి రోజు రాత్రి 7 గంటలకు చేరుకుంటాయి. తిరిగి ఈనెల 24, డిసెంబరు ఒకటో తేదీ కొల్లంలో అర్ధరాత్రి 2.30 గంటలకు బయలుదేరి ఇవే మార్గంలోనే వస్తాయి.

ప్రాణదానం ట్రస్టుకు రూ.50 లక్షల విరాళం



దాత తరపున విరాళం చెక్కును టీటీడీ అదనపు ఈవోకు అందజేస్తున్న సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి

తిరుమల, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): టీటీడీ ప్రాణదానం ట్రస్టుకు శుక్రవారం రూ.50 లక్షలు విరాళంగా అందింది. బెంగళూరుకు చెందిన బీఎంకె నగేష్ ఈ విరాళం మొత్తాన్ని చెక్ రూపంలో టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి చేతుల మీదుగా తిరుమలలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేయించారు. ప్రాణదానం ట్రస్టుకు వినియోగించాలని కోరారు.

శ్రీవారికి కానుకగా 15 ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాలు



ద్విచక్ర వాహనాల తాళాలను టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేస్తున్న దాత వెంకటనాగరాజ

తిరుమల, నవంబరు15 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారికి శుక్రవారం 15 ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాలు విరాళంగా అందాయి. హైదరాబాదుకు చెందిన పెరల్ మినరల్స్ అండ్ మైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ సి.వెంకట నాగరాజ ఈ 15 టీవీఎస్ ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాలను అందజేశారు. ముందుగా వీటికి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాహనాలకు తాళాలను టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి దాత అందజేవారు. ఈ వాహనాల మొత్తం విలువ రూ.22 లక్షలు అని దాత వెల్లడించారు.

నాటు బాంబులు విసిరిన కేసులో
నిందితుడి అరెస్టు

తడ, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): పోలీసులపైకి నాటు బాంబులు విసిరిన కేసులో తప్పించు తిరుగుతున్న నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు. తమిళనాడు రాష్ట్రంలో పాత కేసుల్లో కొందరు నిందితులు ఉన్న కొందరు తడ శివాలయం వెనుక వైపు ఉన్న ఓ ఇంట్లో తలదాచుకున్నట్లు తెలుసుకున్న మధురావాయిల్ పోలీసులు 2021 ఏప్రిల్ 27వ తేదీన ఆ ఇంటిని చుట్టుముట్టారు. ఈ సమయంలో 9 మంది నిందితులు తమిళనాడు పోలీసుల పైకి నాటుబాంబులు విసిరేసి పరారయ్యారు. ఈ కేసుకు సంబంధించి కొంతమందిని అప్పట్లోనే పోలీసులు అరెస్టు చేశారు. చెన్నైలోని మాధవరానికి చెందిన వర్గీస్ జోసెఫ్ తప్పించు తిరుగుతుండగా శుక్రవారం ఉదయం తడ రైల్వేస్టేషన్ వద్ద అతడిని పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను సూళ్లూరుపేట సీఐ మురళీకృష్ణ, ఎస్ఐ కొండపనాయుడు మీడియాకు వెల్లడించారు. నిందితుడిని కోర్టులోని హాజరు పరచగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించడంతో గూడూరు సబ్ జైలుకు తరలించినట్లు సీఐ తెలిపారు.

గూడూరు
సూళ్లూరుపేట/వెంకటగిరి

చెంగాళమ్మ చుట్టూ పేట రాజకీయం
చైర్మన్ పదవికి పోటీపడుతున్న తెలుగు తమ్ముళ్లు



చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానం

తడ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట రాజకీయం ప్రస్తుతం చెంగాళమ్మ చుట్టూ తిరుగుతోంది. ఆలయ పాలకమండలి అధ్యక్ష పదవి ఎవరికి దక్కుతుందనే చర్చ జోరుగా నడుస్తోంది. హుండీ ఆదాయమే ఏడాదికి రెండున్నర కోట్లున్న ఈ ఆలయానికి తమిళ, తెలుగు భక్తులు వెల్లువగా వస్తుంటారు. పేట టీడీపీలో రెండు వర్గాలుగా రాజకీయాలు సాగుతున్నాయి. ఈ రెండు వర్గాల నుంచీ ఆశావహులు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. సూళ్లూరుపేట, గూడూరు, వెంకటగిరి నియోజకవర్గాల్లో మంచి పట్టున్న వ్యాపారవేత్త కొండేపాటి గంగాప్రసాద్ ఆశీస్సులున్న వారికే ఈ పదవి దక్కుతుందని అంతా భావిస్తున్నారు. ఎమ్మెల్యే విజయశ్రీ ఈయనతో సఖ్యతగా ఉంటున్నందున వీరిద్దరి అండ ఉన్నవారే చెంగాళమ్మ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ అవుతారు. టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్‌రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ గట్టి ప్రయత్నాల్లో ఉన్నారు. మరోవైపు వేనాటి సతీష్‌రెడ్డి నెల్లూరు జిల్లాకు చెందిన మంత్రితోపాటు మరో మాజీ మంత్రి సహకారంతో ఆ పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. వీళ్లే కాకుండా వైసీపీకి రాజీనామా చేసి టీడీపీ తీర్థం పుచ్చుకోవడానికి గ్రీన్ సిగ్నల్ కోసం వేచివున్న చెంగాళమ్మ ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి కూడా గంపెడు ఆశలు పెట్టుకున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే రెండుసార్లు చైర్మన్‌గా పనిచేసిన ఆయన తన భార్యకు కేటాయించమని అడుగుతున్నట్టు చెప్పుకుంటున్నారు. మొత్తానికి పేట నియోజకవర్గం టీడీపీలో పదహైదేళ్లుగా కొనసాగుతున్న వర్గ విభేదాలు ఏమాత్రం సమసిపోలేదని చెంగాళమ్మ చైర్మన్ పదవికి పోటీపడుతున్న తీరు వెల్లడిస్తోంది.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మత్స్యకారులు

వాకాడు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పూడిరాయదొరువు వద్ద సముద్ర ముఖద్వారం పూడికతీత పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించడం పట్ల మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని కొండూరుపాళెం, తూపిలిపాళెం మత్స్యకారులు సీఎం చంద్ర బాబు నాయుడు, ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ చిత్రపటాలకు టీడీపీ నాయకులతో కలసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మత్స్యకార నాయకుడు మహేంద్ర మాట్లాడుతూ సముద్ర ముఖద్వారాల అభివృద్ధికి రూ.97 కోట్లు మంజూరు చేసేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, పాపారెడ్డి పురుషోత్తమరెడ్డి, కుంచం దయాకర్, తిరుమూరు శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు సుధాకర్‌రెడ్డి, దోశకాయల కృష్ణమూర్తి, తడిమి వెంకటేష్ పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

గూడూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): విద్యార్థినిలు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని నెల్లూరు జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షుడు మయూరి శ్యామ్‌యాదవ్ అన్నారు. రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీల్లో ప్రతిభచాటిన విద్యార్థినిలకు శుక్రవారం స్థానిక మినీగురుకులం పాఠశాలలో బూట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఏలూరు జిల్లాలో జరిగిన అండర్-14 ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీల్లో విద్యార్థినిలు శ్రీలేఖ, సాయిమేఘన, అంజూశ్రీ ప్రతిభ చాటారన్నారు.కార్యక్రమంలో కోటేశ్వరరావు, భాస్కర్, మల్లికార్జున, మేరీప్రియత, నాగూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు



చపాతి మేకింగ్ మిషన్‌ను పరిశీలిస్తున్న సతీష్‌కుమార్

గూడూరు అర్బన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): చిన్నతరహా పరిశ్రమలను ఏర్పాటు చేసి మధ్య తరగతి ప్రజలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు చర్యలు చేపట్టినట్లు జిల్లా ఆహార పరిశ్రమల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సతీష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక చవటపాళెంలో పీఎంఎఫ్‌ఎం పథకం ద్వారా ఏర్పాటు చేసిన చపాతీల తయారీ పరిశ్రమను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేకిన్ ఇండియాలో భాగంగా కేంద్రప్రభుత్వం చిన్న తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసి పేద, మధ్య తరగతి ప్రజలను ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు పలు పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం ద్వారా 35 శాతం రాయితీని కేంద్రప్రభుత్వం భరిస్తుందన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పట్టణాధ్యక్షుడి పుట్టిరోజు వేడుకలు

గూడూరు అర్బన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): బీజేపీ పట్టణాధ్యక్షుడు ఆరికట్ల బాలకృష్ణమ నాయుడు పుట్టిరోజు వేడుకలను స్థానిక నరసింగరావు పేటలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. దయాకర్, శ్రీనివాసులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు మెమో రైళ్ల రద్దు

తడ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట - తడ మధ్య జరుగుతున్న రైల్వే ఇంజనీరింగ్ పనుల దృష్ట్యా సదరన్ రైల్వే పలు మెమో లోకల్ రైళ్లను రద్దు చేసింది. సూళ్లూరుపేట సమీపంలోని కాళంగినది వద్ద బ్రిడ్జికి మరమ్మతులు చేస్తుండడంతో శుక్రవారం అర్ధరాత్రి 12నుంచి శనివారం ఉదయం 8గంటల వరకు సూళ్లూరుపేట - తడ మధ్య రైళ్ల రాకపోకలను నిలిపివేశారు.

రద్దైన రైళ్ల వివరాలు

- ట్రైన్ నెంబరు 06745, సూళ్లూరుపేట నుంచి నెల్లూరుకు ఉదయం 7.50 నిమిషాలకు బయలుదేరే మెమో రైలు
- ట్రైన్ నెంబరు 06746, నెల్లూరు నుంచి సూళ్లూరుపేటకు ఉదయం 10.20 నిమిషాలకు వచ్చే మెమో రైలు
- ట్రైన్ నెంబరు 06741, చెన్నై నుంచి సూళ్లూరుపేటకు ఉదయం 5.15 నిమిషాలకు బయలుదేరే రైలు
- ట్రైన్ నెంబరు 06742, సూళ్లూరుపేట నుంచి చెన్నైకు మధ్యాహ్నం 12.30 నిమిషాలకు బయలుదేరే మెమో రైలును పూర్తిగా రద్దు చేశారు.

ఇవే కాకుండా సూళ్లూరుపేట - చెన్నై మధ్య నడిచే పలు లోకల్ రైళ్లను సూళ్లూరుపేట, ఎలాఊరు మధ్య పాక్షికంగా రద్దు చేశారు. ఆ రైళ్లు ఎలాఊరు నుంచి చెన్నై మధ్య రాకపోకలు సాగిస్తాయి.

లారీని ఢీకొన్న ప్రైవేట్ బస్సు

నాయుడుపేట టౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : నాయుడుపేట - పండ్లూరు జాతీయ రహదారి సమీపంలో శుక్రవారం తెల్లవారు జామున ఆగి ఉన్న లారీని వెనుక వైపు నుంచి ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు. లారీ, బస్సు పాక్షికంగా దెబ్బతిన్నాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.





వెంకటగిరి - నాయుడుపేట రోడ్డు, మోడల్ స్కూల్ రహదారిలో మలుపులు

మలుపులు... ప్రమాదాల పిలుపులు

వెంకటగిరి టౌన్, నవంబరు 15 (నవంబరు): వెంకటగిరి మండలంలోని ప్రధాన రహదారుల్లో పలు చోట్ల మలుపులు ప్రమాదాలకు నిలయంగా మారాయి. ప్రధానంగా వెంకటగిరి - నాయుడుపేట మార్గంలో నాలుగు మలుపులు ఉన్నాయి. ఎక్కడా సూచిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు ప్రమాదాల భారిన పడుతున్నారు. అదే మార్గంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల వద్ద సూచిక బోర్డు ఏర్పాటు చేయకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాగే వెంకటగిరి నుంచి రాపూరు వెళ్లే మార్గంలో కాంపాళెం క్రాస్ వద్ద పెద్ద మలుపు ఉంది. ఇక్కడ కూడా సూచిక బోర్డు లేకపోవడంతో ప్రమదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇక చిన్నపాటి వర్షాలకే ఆర్‌అండ్‌బీ రోడ్లు కూడా గోతులు మయంగా మారాయి. వెంకటగిరి, నాయుడుపేట, గూడూరు రోడ్డు మార్గం రహదారులు అధ్వనంగా మాడంతో ప్రయాణం నరకప్రాయంగా మారింది. వెంకటగిరి మోడల్ స్కూల్ వద్ద పైపులైను తవ్వడంతో పెద్ద గుంతగా ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.



రైల్వే స్టేషన్ రోడ్డులో మలుపు

కార్తీక పౌర్ణమి పూజలు



గూడూరు శివాలయంలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

గూడూరు/చిల్లకూరు/కోట/వెంకటగిరి టౌన్/సూళ్లూరుపేట/నాయుడు పేట టౌన్/తడ/ ఓజిలి, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): కార్తీక పౌర్ణమి సందర్భంగా గూడూరు పట్టణంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే ఆలయాల్లో భక్తులు స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు జరిపారు. పట్టనంలోని శివాలయం, వీరభద్రస్వామి ఆలయం, సోమేశ్వరస్వామి ఆలయాలలో భక్తులు పూజలు చేసి కార్తీక దీపాలను వెలిగించారు. ● చిల్లకూరు మండలంలోని కలవకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవం నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపారు. బూదనంలోని శివాలయంలో జ్వాలాతోరణం నిర్వహించారు. అలాగే చేడిమాల గ్రామంలోని నాగలింగేశ్వరస్వామి ఆలయంలో కార్తీక దీపాలు వెలిగించారు. ● కోట మండలంలోని గూడలి కామాక్షీదేవి సమేత సంఘమేశ్వరుడు, వంజివాకలోని కామాక్షీదేవి సమేత జలసిద్దేశ్వరుడు, కోటలోని సోమేశ్వర ఆలయాల్లో కార్తీక పౌర్ణమి పూజలు జరిగాయి. ఆయా ఆలయాల్లో స్వామివారి విగ్రహాలకు అభిషేకాలు చేసి విశేషంగా అలంకరించారు. తెల్లవారుజాము నుంచే మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు. గూడలి స్వర్ణముఖినదిలో కార్తీక దీపాలను వదిలారు. అదేవిధంగా వంజివాకలో ఆలయ ధర్మకర్త పొక్కాలి బాలాజీశెట్టి, సీనియర్ టీడీపీ నాయకులు కొనిశెట్టి రమేష్, దీప ఆధ్వర్యంలో జలసిద్దేశ్వరస్వామికి పూలాభిషేకాలు జరిగాయి. ● వెంకటగిరి పట్టణంలోని పెద్ద శివాలయం, హరహర క్షేత్రం, రామలింగేశ్వర స్వామి, వల్లివేడు క్రాస్ రోడ్డు వద్ద మల్లిఖార్జున భ్రమరాంబ ఆలయం, బంగారుపేటలో విష్ణుదుర్గా పరమేశ్వరి శక్తి పీఠంలో శుక్రవారం కార్తీక పూర్ణిమ పూజలు నిర్వహించారు. రాత్రి కార్తీక దీపాలు వెలిగించారు. స్వామి వివేకానంద యువసేన ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ● సూళ్లూరుపేటలో పలు ఆయాల్లో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలు వైభవంగా జరిగాయి. పట్టణంలోని నాగేశ్వరస్వామి ఆలయం, మన్నారు పోలూరులోని సంతానేశ్వరస్వామి ఆలయం, కాల్యాణేశ్వరి ఆలయాల్లో ఉదయం నుంచే భక్తుల సందడి కనిపించింది. నాగేశ్వరస్వామి ఆలయంలో మహిళలు దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామివారికి అభిషేకనంతరం పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. టీడీపీ కార్యాలయం వద్దనున్న అభయశంకరుడి ఆలయంలో రుద్రాభిషేకం చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. ● నాయుడుపేట పట్టణంలోని శివాలయాల్లో కార్తీక పౌర్ణమి పూజలు నిర్వహించారు. స్వర్ణముఖినది తీరాన వెలసిన ప్రసునాంబ సమేత నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో వేకువజాము నుంచే మహిళలు కార్తీక దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. స్వర్ణముఖినదిలో భక్తులు స్నానాలు ఆచరించి నీలకంఠేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ● తడ మండలంలోని బోడిలింగాలపాడు వద్ద ఉన్న భువనేశ్వరస్వామి ఆలయం, మాంబట్టు వద్ద ఉన్న అన్నపూర్ణదేవి సమేత కాశీవిశ్వేశ్వర ఆలయం, వాటంబేడులో ఉన్న విశాలాక్షి సమేత కాశీవిశ్వేశ్వర ఆలయాల్లో కార్తీక పౌర్ణమి పూజలు జరిగాయి. భువనేశ్వరస్వామికి అన్నాభిషేకం చేశారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయంలో కార్తీక దీపాలను వెలిగించి శివనామస్మరణ చేశారు. ● ఓజిలి మండలంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలు జరిగాయి. మండలంలోని పలు ఆలయాలను విద్యుద్దీపాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం మహిళలు కార్తీక దీపాలను వెలిగించారు.



చిల్లకూరు మండలం చేడిమాల గ్రామంలోని శివాలయంలో కార్తీకదీపాలు వెలిగిస్తున్న భక్తులు









వెంకటగిరి టౌన్: పెద్ద శివాలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు - కోటలోని సోమేశ్వరస్వామికి దీపాలంకరణ - సూళ్లూరు పేట: పుష్పాలంకరణలో నాగేశ్వరస్వామి - తడ: అన్నాభిషేకంలో శివయ్య

మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా మార్చండి

వెంకటగిరి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా మార్చాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్ యూనియన్ నేతలు కోరారు. శుక్రవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో సీడీపీవో షంషాద్‌బేగంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షురాలు మంజుల మాట్లాడుతూ గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు సేవ లందిస్తున్న మినీ అంగన్‌వాడీ వర్కర్లకు పనిభారం ఎక్కువగా ఉన్నా తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మినీ వర్కర్లకు పదోన్నతి కల్పించడంతో పాటు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలలని కోరారు. కార్యక్రమంలో రమణమ్మ, నిర్మలమ్మ తదితరులు పాల్గొన్నారు.

చెంగాళమ్మ ఆలయంలో చండీయాగం



చండీయాగంలో ఉభయకర్త దువ్వూరు బాలచంద్రా రెడ్డి

సూళ్లూరుపేట, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): చెంగాళమ్మ ఆలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా మహా చండీయాగం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని యాగశాల మండపంలో అమ్మవారి ఉత్సవ విగ్రహం ఏర్పాటు చేసి వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ యాగం నిర్వహించారు. ఆలయ మాజీ ట్రస్టు బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రా రెడ్డి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. యాగం అనంతరం ఉభయకర్తలకు సహాయ కమిషనర్ ప్రసన్నలక్ష్మి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

చెంగాళమ్మకు శారద పీఠం వస్త్రాల సమర్పణ

సూళ్లూరుపేట, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ పరమేశ్వరికి శృంగేరి శారదా పీఠం వస్త్రాలను శుక్రవారం సమర్పించారు. శృంగేరి శారదపీఠం జగద్గురు విధుశేఖర భారతి స్వామి శిష్యుల ద్వారా అమ్మవారికి వస్త్రాలు అందజేశారు. వారికి ఆలయ సహాయ కమిషనర్ ప్రసన్నలక్ష్మి స్వాగతం పలికారు.

సీపీఎం పట్టణ ఆర్గనైజింగ్ కమిటీ నియామకం

సూళ్లూరుపేట, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట పట్టణ సీపీఎం ఆర్గనైజింగ్ కమిటీని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి.నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ కన్వీనర్‌గా సుంకర అల్లెయ్య, సభ్యులుగా ఎస్‌కె.రియాజ్, సీహెచ్ చంద్రశేఖర్, లక్ష్మయ్య, రామరాజు, కొండయ్య, బాల గురుమూర్తిని నియమించారు. ఎఐటీయూ జిల్లా కార్యదర్శి మురళి, ఉపాధ్యక్షుడు పుల్లయ్య, జిల్లా శ్రామిక మహిళా అధ్యక్షురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


ప్రజా సమస్యలు పరిష్కరించండి

వెంకటగిరి టౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రజలు విన్నవించే ప్రతి సమస్యనూ పరిష్కరించాలని ఎంపీడీవో కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని యాతలూరులో సచివాలయాన్ని ఆయన తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ సిబ్బంది ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5.30వరకు ఖచ్చితంగా విధులు నిర్వహించాలన్నారు. విధులు సక్రమంగా నిర్వహించకపోతే జీతాల బిల్లులు పెట్టబోమన్నారు. బ్యాంక్ ఖాతాల్లో ఎన్‌పీసీఐ లింక్ చేయించాలని, మొత్తం 2190 ఇన్‌యాక్టివిటీలో ఉన్నాయని, వాటిని యాక్టివ్‌లో పెట్టాలని సూచించారు.

గురుకులాల్లో కార్పొరేట్ స్థాయి బోధన

కోట, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): గురుకులాల్లో కార్పొరేట్ స్థాయికి మించి విద్యాబోధన జరుగుతోందని బీసీ గురుకులాల రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ మాధవయ్య అన్నారు. కోట మండలం విద్యానగర్‌లోని బీసీ బాలికల గురుకులాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. గురుకులాల జిల్లా కన్వీనర్ నారాయణరావుతో కలసి పాఠశాలలోని గదులను పరిశీలించారు. విద్యాబోధనపై బోధన, బోధనేతర సిబ్బందితో సమీక్షించారు. అదేవిధంగా 10వ తరగతి పరీక్షా ఫలితాలపై ఆరా తీశారు. ప్రిన్సిపాల్ అంజనమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కెనరాబ్యాంకు సేవలు విస్తరిస్తున్నాం
ఎండీ సత్యనారాయణరాజు



కెనరాబ్యాంక్ సర్కిల్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న బ్యాంకు ఎండీ, సీఈవో సత్యనారాయణరాజు

తిరుపతి(ఆటోనగర్), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): బ్యాంకింగ్ రంగంలో సరికొత్త ఆలోచనలతో కెనరా బ్యాంకు సేవలను విస్తరిస్తున్నామని, తద్వారా ప్రజలకు మరింత చేరువవుతుందని బ్యాంకు ఎండీ, సీఈవో సత్యనారాయణరాజు తెలిపారు. ఎమ్మార్‌పల్లె పోలీస్‌స్టేషన్‌కు సమీపంలో ఏర్పాటు చేసిన కెనరా బ్యాంక్ సర్కిల్ కార్యాలయ సముదాయాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. తిరుపతిలో ఇప్పటివరకు రీజనల్ బ్యాంకు మాత్రమే ఉండేదని, ప్రస్తుతం సర్కిల్ ఆఫీసు ఏర్పాటు చేశామని చెప్పారు. డబుల్ డిజిట్ గ్రోత్ సాధించి గత సెప్టెంబరులో రూ.4వేల కోట్ల లాభం ఆర్జించామన్నారు. నూతన పథకాల ద్వారా ప్రామాణికమైన వడ్డీరేట్లతో రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా మరో 250 బ్రాంచ్‌లను ఏర్పాటు చేయదలచామని వెల్లడించారు. ఖాతాదారుల సౌకర్యార్థం ఏఐ1 యాప్‌ను రూపొందించామని, తద్వారా సులభంగా బ్యాంకింగ్ సేవలు పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు పాండురంగ, రామనాయక్, రవికృష్ణ, సత్యప్రకాష్‌సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గూడూరు అర్బన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని డీఈ ప్రసాద్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎమ్మెల్యే సునీల్‌కు టీడీపీ నేతల సత్కారం



సునీల్‌కుమార్‌ను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

గూడూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వానికి విన్నవించడం పట్ల టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం విజయవాడలో ఎమ్మెల్యేను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం జిల్లాల పునర్విభజనలో గూడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో కలపడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రం వెళ్లాలంటే దూరం కావడంతో ఉద్యోగులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికలకు ముందు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ గూడూరును నెల్లూరులో కలుపుతామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. గూడూరు ప్రజల ప్రధాన సమస్యను అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే వినిపించినందుకు నియోజకవర్గ ప్రజల తరుపున ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో అబ్దుల్ రహీం, బిల్లు చెంచురామయ్య, ఇశ్రాయిల్ కుమార్ తదిరులు పాల్గొన్నారు.

కుర్చీల వితరణ



సీడీపీవోకు కుర్చీలు అందజేస్తున్న జగదీష్

వెంకటగిరి టౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని కుమ్మరిగుంట-1 అంగన్‌వాడీ కేంద్రానికి కెడిడ్ ఆక్సిస్ ఇండియా ఫౌండేషన్ నిర్వహకుడు జగదీష్ కుర్చీలు, కార్పెట్స్ శుక్రవారం వితరణగా అందించారు. ఏఎం సిద్దారెడ్డి, చంద్ర బాబు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

కోట, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం జరిగింది. డీఎల్‌పీవో వెంకటరమణ, ఎంపీడీవో వేణు, రీసోర్స్ పర్సన్లు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలకు శిక్షణ ఇచ్చారు. 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాల్లో పంచాయతీలకు వచ్చే నిదులు, వాటి వినియోగంపై ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీపీ అంజమ్మ, జడ్పీటీసీ కోటయ్య, సర్పంచు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.